


అర్జున్ సమాచారం
PRGI NO: TGTEL/25/A5314
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక
ఎడిటర్ : లింగం రాజయ్య
బ్యూరో చీఫ్ : గిరవెన రాకేష్




నల్లగొండ హైదరాబాద్ రంగారెడ్డి | epaper.arjun saamaacharam.com | శనివారం 1, ఆగస్టు 2026 | సంపుటి :1 సంచిక : 204 | పేజీలు : 8 , వెల.2.00

# పార్లమెంట్ ఆవరణలో
# వినూత్న స్కిట్




- అతిథి పాత్రలో రాహుల్ గాంధీ
- ఆయన కొంత మొత్తాన్ని హుండీలో వేశారు
- పలువురు ఎంపీలు విరాళాలు

2 లో..

దేశ వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశమైన అయోధ్య రామాలయంవిరాళాల చోరీ విషయంలో విపక్షాలు ఆందోళనలను తీవ్రం చేస్తున్నాయి. ఈ నిరసనల్లో భాగంగానే స్వతంత్ర ఎంపీ రాజేశ్ రంజన్ (పప్పు యాదవ్) పార్లమెంట్ ఆవరణలో వినూత్న స్కిట్ ప్రదర్శించారు. కాషాయ వస్త్రాలు ధరించి, ఓ సన్యాసి వేషంలో వచ్చిన ఆయన.. పార్లమెంట్ పరిసరాల్లో కూర్చొని విరాళాలు సేకరించారు. సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ రుచి వీరా (మోరదాబాద్), అవధేశ్ ప్రసాద్ (అయోధ్య) కూడా ఈ స్కిట్‌లో నటించారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అతిథి పాత్రలో కనిపించారు.



## విడాకులు మంజూరు చేస్తాం: సుప్రీం కోర్టు

జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఆయన భార్య పాయల్‌కు విడాకులు మంజూరు చేస్తామని సుప్రీంకోర్టు వెల్లడించింది. తమ వివాహ బంధాన్ని పరస్పర అంగీకారంతో రద్దు చేసుకుని.. పెండింగ్‌లో ఉన్న అన్ని వివాదాలను పరిష్కరించుకోవడానికి ఇరువురు అంగీకరించడంతో ఈ తీర్పు వెలువరించింది. ఒమర్ అబ్దుల్లా.. పాయల్‌ను 1994లో వివాహం చేసుకున్నారు. వారికి ఇద్దరు కుమారులు. 2011లో ఒమర్ తన భార్య నుంచి విడిపోతున్నట్లు బహిరంగంగా ప్రకటించి.. వారి 17 ఏళ్ల వివాహ బంధానికి ముగింపు పలికారు.

2



## ఆయన దీక్ష చేయకపోతే ధర్మేంద్ర రాజీనామా సాధ్యమయ్యేది కాదు: అభిజీత్ దీప్కే

సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్‌తో తనకు విభేదాలు ఉన్నాయన్న వార్తలను కాక్రోచ్ జనతాపార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే కొట్టిపారేశారు. నీట్ పేపర్ లీక్ ఉద్యమంలో ఆయన త్యాగాన్ని ఎన్నటికీ మర్చిపోలేమని అన్నారు. తమ మధ్య ఏకాభిప్రాయం ఉందని స్పష్టం చేశారు. జాతీయ మీడియాకు ఇచ్చిన తాజాగా ఇంటర్వ్యూలో అభిజీత్ దీప్కే ఈ వ్యాఖ్యలు చేశారు. ఆందోళన ముగింపు ప్రసంగంలో సోనమ్ వాంగ్‌చుక్ గురించి తాను ప్రస్తావించకపోవడానికి విభేదాలే కారణమన్న వాదనను అభిజీత్ తోసిపుచ్చారు. తమ మధ్య ఏకాభిప్రాయం ఉందని అన్నారు. ఆయనతో ఫోన్‌లో మాట్లాడినట్టు కూడా తెలిపారు.

2

## లక్ష్యాలను నెరవేర్చకపోతే కఠిన చర్యలు తప్పవు..



ఆయిల్ పామ్ కంపెనీలతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈరోజు(శుక్రవారం) రాష్ట్ర సచివాలయంలో జరిగిన సమావేశంలో ఆయిల్ పామ్ సాగు విస్తరణపై కీలకంగా చర్చించారు. ఆయిల్ పామ్ కంపెనీల లక్ష్యాలు, మిల్లుల నిర్మాణ పనులు తదితర అంశాలపై ప్రధానంగా చర్చించారు. ఈ సందర్భంగా అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. కంపెనీల లక్ష్యాల సాధనపై మంత్రి ఆరా తీశారు. ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ మిల్లుల పనులపై సమీక్షించారు.

వార్త 2లో



2

## పెద్ది సుదర్శన్‌రెడ్డి మృతి పట్ల సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి

నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మృతి పట్ల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమంలో పెద్ది సుదర్శన్ రెడ్డి పోషించిన పాత్ర చిరస్మరణీయమని సీఎం పేర్కొన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## ఫార్ములా-ఈ రేస్ కేసు.. 25వ తేదీకి విచారణ వాయిదా

2



ఫార్ములా-ఈ రేస్ కేసు విచారణలో భాగంగా నాంపల్లి ఏసీబీ కోర్టులో ఈరోజు(శుక్రవారం) విచారణ జరిగింది. ఈ విచారణకు మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు హాజరయ్యారు.



## భారత్‌కు జిన్‌పింగ్ రాక?.. బ్రిక్స్ సదస్సుకు హాజరయ్యే అవకాశం!

చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ ఈ ఏడాది సెప్టెంబర్‌లో భారత్‌ను సందర్శించే అవకాశమున్నట్లు దౌత్య వర్గాలు తెలిపాయి. ఢిల్లీలో సెప్టెంబర్ 12, 13 తేదీల్లో జరగనున్న బ్రిక్స్( శిఖరాగ్ర సదస్సుకు ఆయన హాజరయ్యే ఛాన్స్ ఉన్నట్టు తెలుస్తోంది.

2




## బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేపై కేసు నమోదు.. లైంగిక వేధింపులు?

## కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు

ఢిల్లీ:

కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. ఇందులో భాగంగా వివిధ పథకాలకు 4,50,988 కోట్ల రూపాయల కేటాయింపునకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రధానమంత్రి సూర్య సరోవర్ యోజన 5070 కోట్లు, ప్రధానమంత్రి కిసాన్ సన్మానిధికి 3,15,614 కోట్లు, ఖేలో ఇండియా పథకం నేషనల్ స్పోర్ట్స్ ఫెడరేషన్ స్కీంకు 36441 కేటాయించింది. సముద్ర మంతన్ పథకానికి 84,084 కోట్ల రూపాయలు, యూని డైరెక్షనల్ ట్విన్ ట్యూబ్ టన్నుల్స్ నిర్మాణానికి 9779 కోట్ల రూపాయల కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది.



2



## లాల్‌దర్వాజా బోనాలకు..2వేల మంది సిబ్బందితో భారీ బందోబస్తు

సిటీలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే లాల్ దర్వాజ బోనాల జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 2వేల మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# విడాకులు మంజూరు చేస్తాం: సుప్రీం కోర్టు

ఇంటర్నెట్ డెస్క్:

జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఆయన భార్య పాయల్‌కు విడాకులు మంజూరు చేస్తామని సుప్రీంకోర్టు వెల్లడించింది. తమ వివాహ బంధాన్ని పరస్పర అంగీకారంతో రద్దు చేసుకుని.. పెండింగ్‌లో ఉన్న అన్ని వివాదాలను పరిష్కరించుకోవడానికి ఇరువురు అంగీకరించడంతో ఈ తీర్పు వెలువరించింది. ఒమర్ అబ్దుల్లా.. పాయల్‌ను 1994లో వివాహం చేసుకున్నారు. వారికి ఇద్దరు కుమారులు. 2011లో ఒమర్ తన భార్య నుంచి విడిపోతున్నట్లు బహిరంగంగా ప్రకటించి.. వారి 17 ఏళ్ల వివాహ బంధానికి ముగింపు పలికారు. నాటి నుంచి వారు విడివిడిగా జీవిస్తున్నారు. ఆమెతో తనకు విడాకులు ఇప్పించాలని కోరుతూ 2016లో ఫ్యామిలీ కోర్టును ఒమర్ ఆశ్రయించారు. కానీ, న్యాయస్థానం దానిని తిరస్కరించింది. దీన్ని సవాల్ చేస్తూ 2023లో ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అక్కడ కూడా ఆయనకు నిరాశే మిగిలింది. దిగువ కోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించింది. దీంతో గతేడాది సుప్రీం కోర్టు (రాబజూతీవఎవ జశీబతీ)ను ఆశ్రయించారు. పరస్పర అంగీకారంతో తమ వివాహ బంధాన్ని రద్దు చేసుకోవాలని అనుకుంటున్నట్లు ఇరువురు ఈ నెల మొదట్లో పిటిషన్ దాఖలు చేశారు. తాజాగా దీనిపై విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం వీరికి విడాకులు మంజూరు చేస్తామంది.

# పార్లమెంట్ ఆవరణలో వినూత్న స్కిట్

## అతిథి పాత్రలో రాహుల్ గాంధీ ఆయన కొంత మొత్తాన్ని హుండీలో వేశారు పలువురు ఎంపీలు విరాళాలు




దిల్లీ: అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

దేశ వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశమైన అయోధ్య రామాలయంవిరాళాల చోరీ విషయంలో విపక్షాలు ఆందోళనలను తీవ్రం చేస్తున్నాయి. ఈ నిరసనల్లో భాగంగానే స్వతంత్ర ఎంపీ రాజేశ్ రంజన్ (పప్పు యాదవ్) పార్లమెంట్ ఆవరణలో వినూత్న స్కిట్ ప్రదర్శించారు. కాషాయ వస్త్రాలు ధరించి, ఓ సన్యాసి వేషంలో వచ్చిన ఆయన.. పార్లమెంట్ పరిసరాల్లో కూర్చొని విరాళాలు సేకరించారు. సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ రుచి వీరా (మొరదాబాద్), అవధేశ్ ప్రసాద్ (అయోధ్య) కూడా ఈ స్కిట్‌లో నటించారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అతిథి పాత్రలో కనిపించారు. ఆయన కొంత మొత్తాన్ని హుండీలో వేశారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీ కూడా తమ వంతుగా విరాళాలు ఇచ్చారు. అలా పలువురు ఎంపీలు ఇచ్చిన విరాళాలతో ఆ సన్యాసి ఉడాయిస్తాడు. అది గమనించిన ఎంపీలు అతడిని పట్టుకొన్ని దేహశుద్ధి చేసినట్లు నటిస్తారు. అక్కడితో స్కిట్ ముగుస్తుంది. దీనిపై సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ ధర్మేంద్ర యాదవ్ మాట్లాడుతూ..“ ఎన్డీఏ ప్రభుత్వ హయాంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన అయోధ్య రామాలయంలో విరాళాల చోరీ జరిగింది. దీనిపై చర్చ చేపట్టాలని విపక్షాలు డిమాండ్ చేస్తూనే ఉన్నాయి. ఇన్నాళ్లూ నీట్ పేపర్ లీక్ అంశంపై ఉభయసభల్లోనూ ఆందోళనలు రేగడంతో ఈ విషయం చర్చకు రాలేదు. దీనిపై చర్చ చేపట్టాలని నేను కూడా పార్లమెంట్ ప్రారంభమైన రోజు నుంచి నోటీసులు ఇస్తూనే ఉన్నాను. కానీ, ప్రభుత్వం నుంచి స్పందన లేదు. అందుకే, పప్పు యాదవ్ ఆలోచనతో ఈ స్కిట్ చేశాం” అని అన్నారు. లోక్‌సభలో పప్పు యాదవ్ కాషాయ వస్త్రధారణ అందరి దృష్టిని ఆకర్షించింది. దీనిపై స్పీకర్ ఓం బిర్లా ఒకింత అసహనం వ్యక్తం చేశారు. సభకు ఇలా రావడం సరికాదన్నారు. ఆయన పేరు ప్రస్తావించకుండానే ‘సభకు విభిన్న వేషధారణలతో వచ్చే సభ్యులకు..’ అంటూ మందలించారు.

# ఆయన దీక్ష చేయకపోతే ధర్మేంద్ర రాజీనామా సాధ్యమయ్యేది కాదు: అభిజీత్ దీప్కే

ఇంటర్నెట్ డెస్క్: అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్‌తో తనకు విభేదాలు ఉన్నాయన్న వార్తలను కాక్రోచ్ జనతాపార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే కొట్టిపారేశారు. నీట్ పేపర్ లీక్ ఉద్యమంలో ఆయన త్యాగాన్ని ఎన్నటికీ మర్చిపోలేమని అన్నారు. తమ మధ్య ఏకాభిప్రాయం ఉందని స్పష్టం చేశారు. జాతీయ మీడియాకు ఇచ్చిన తాజాగా ఇంటర్వ్యూలో అభిజీత్ దీప్కే ఈ వ్యాఖ్యలు చేశారు. ఆందోళన ముగింపు ప్రసంగంలో సోనమ్ వాంగ్‌చుక్ గురించి తాను ప్రస్తావించకపోవడానికి విభేదాలే కారణమన్న వాదనను అభిజీత్ తోసిపుచ్చారు. తమ మధ్య ఏకాభిప్రాయం ఉందని అన్నారు. ఆయనతో ఫోన్‌లో మాట్లాడినట్టు కూడా తెలిపారు. నాటి ఆందోళన యువత చేపట్టారని, పోలీసు చర్యలను ఎదుర్కొన్నారని అన్నారు. కాబట్టి తన ప్రసంగంలో వారికి ధన్యవాదాలు తెలిపానని అభిజీత్ వివరించారు. ‘కానీ వాంగ్‌చుక్ సర్ త్యాగాన్ని మేము ఎన్నటికీ మర్చిపోలేము. ఆయన తన ప్రాణాల్ని సైతం లెక్క చేయక 26 రోజుల పాటు ఆమరణ దీక్ష చేశారు. తన ప్రాణాల్ని పణంగా పెట్టి జాతి అంతరాత్మను జాగృతం చేశారు. యువత వీధుల్లోకి వచ్చి ప్రభుత్వాన్ని ప్రశ్నించేలా చేశారు. ఆయన ఆమరణ దీక్ష చేయకుంటే ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా సాధ్యమయ్యేదే కాదు’ అని అన్నారు. ఆమరణ దీక్షను ముగించాలని తాను వ్యక్తిగతంగా ఎన్నోసార్లు చెప్పానని చెప్పారు. కేంద్ర మంత్రుల సమక్షంలో వాంగ్‌చుక్ దీక్షను విరమించడం విచారం కలిగించిందా అన్న ప్రశ్నకు అలాంటిదేమీ లేదని అభిజీత్ బదులిచ్చారు. ఆసుపత్రిలో వాంగ్‌చుక్‌ను కలిసేందుకు తనను అనుమతించకుండా, కేంద్ర మంత్రులకు ఆ అవకాశం కల్పించినందుకు అసంతృప్తి కలిగిందని చెప్పారు. ఇతర సీజేపీ సభ్యులతో పాటు ప్రతిపక్ష నాయకులను కూడా వాంగ్‌చుక్‌ను కలిసేందుకు అనుమతించలేదని అన్నారు. ఒక రకంగా చూస్తే కేంద్రం వాంగ్‌చుక్‌ను కిడ్నాప్ చేసినట్టేనని వ్యాఖ్యానించారు. అయితే, వాంగ్‌చుక్ తన దీక్షను విరమించారని తెలిసి ఊపిరి పీల్చుకున్నట్టు దీప్కే తెలిపారు. దేశ భవిష్యత్తుకు ఆయన అవసరం ఉందని వ్యాఖ్యానించారు. సీజేపీకి రాజకీయ పార్టీగా మారే ఉద్దేశం లేదని మరోసారి చెప్పారు. రాజకీయంగా ఒత్తిడి తెచ్చే ప్రషర్ గ్రూప్‌గా మాత్రమే కొనసాగుతామని అన్నారు. ప్రభుత్వంలో జవాబుదారీతనం తేవడమే తన లక్ష్యమని అన్నారు. తాను రాజకీయ నాయకుడిగా మారనని కూడా చెప్పారు. నేటి పరిస్థితుల్లో అర్థవంతమైన మార్పులు ప్రజా ఉద్యమాలతోనే సాధ్యమని చెప్పారు.

# ఫార్ములా-ఈ రేస్ కేసు.. 25వ తేదీకి విచారణ వాయిదా

హైదరాబాద్, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

ఫార్ములా–ఈ రేస్ కేసు విచారణలో భాగంగా నాంపల్లి ఏసీబీ కోర్టులో ఈరోజు(శుక్రవారం) విచారణ జరిగింది. ఈ విచారణకు మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు హాజరయ్యారు. ఏసీబీ కోర్టు నోటీసులతో తొలిసారిగా విచారణకు కేటీఆర్, ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డి హాజరయ్యారు. ఫార్ములా–ఈ రేస్ కేసులో ఇప్పటికే ాజదీ చార్జ్‌షీట్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. కార్ రేస్‌తో ఎవీణూకు రూ. 54.88 కోట్ల నష్టం జరిగిందని చార్జ్‌షీట్‌లో ఏసీబీ అధికారులు పేర్కొన్నారు. కేటీఆర్, ఐఏఎస్ అర్వింద్ కుమార్, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డి, ఖీజూ కంపెనీని నిందితులుగా ఏసీబీ అధికారులు ఈ కేసులో చేర్చారు. ఛార్జ్‌షీట్ ధాఖలు చేసిన తర్వాత మొదటి కేసును న్యాయస్థానం విచారణ చేపట్టింది. ఈ ఛార్జ్‌షీట్‌ను పరిగణలోకి తీసుకున్నామని కోర్టు తెలిపింది. తదుపరి ఈ కేసులో ట్రయల్ మొదలు పెట్టనుంది. తదుపరి విచారణను ఆగస్టు25వ తేదీకి ఏసీబీ కోర్టు వాయిదా వేసింది. కేటీఆర్ లక్ష పూచీకత్తు , 2 షూరిటీస్ సమర్పించాలని న్యాయస్థానం ఆదేశించింది.

# బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేపై కేసు నమోదు.. లైంగిక వేధింపులు?

హైదరాబాద్: అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావుపై పంజాగుట్ట పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. మాజీ ఎమ్మెల్యే కాంతారావు.. తనను లైంగికంగా వేధించారని ఓ యువతి పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు వివరాల మేరకు.. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు.. తనను వివాహం చేసుకుంటానని నమ్మించి మోసం చేశారని బాధితురాలు పంజాగుట్ట పీఎస్‌లో ఫిర్యాదు చేసింది. యూట్యూబ్ చానెల్ పేరుతో ప్లాట్‌కు పిలిపించి వేధించారని పేర్కొంది. ఇదే సమయంలో కాంతారావు.. తన ప్రైవేటు ఫొటోలతో బ్లాక్ మెయిల్ చేస్తున్నారని యువతి ఆరోపించింది. అలాగే, రియల్ ఎస్టేట్ పేరుతో తన వద్ద నాలుగు లక్షలు తీసుకుని మోసం చేశారని కూడా ఫిర్యాదులో పేర్కొంది. దీంతో, బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు ఈనెల 26న కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు తెలిపారు. ఇదిలా ఉండగా.. పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేసిన నేపథ్యంలో రేగా కాంతారావు.. తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేయాలని పిటిషన్ చేశారు. దీంతో, తెలంగాణ హైకోర్టు నేడు విచారణ చేపట్టనుంది.

# భారత్‌కు జిన్‌పింగ్ రాక?.. బ్రిక్స్ సదస్సుకు హాజరయ్యే అవకాశం!

ఇంటర్నెట్ డెస్క్: అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ ఈ ఏడాది సెప్టెంబర్‌లో భారత్‌ను సందర్శించే అవకాశమున్నట్లు దౌత్య వర్గాలు తెలిపాయి. ఢిల్లీలో సెప్టెంబర్ 12, 13 తేదీల్లో జరగనున్న బ్రిక్స్( శిఖరాగ్ర సదస్సుకు ఆయన హాజరయ్యే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. ఈ పర్యటన ఖరారైతే.. 2020లో గల్వాన్ లోయలో భారత్–చైనా సైన్యాల మధ్య జరిగిన ఘర్షణ అనంతరం జిన్‌పింగ్ భారత్‌కు రావడమిదే తొలిసారి కానుంది. జిన్‌పింగ్ చివరిసారిగా 2019 అక్టోబర్‌లో భారత్‌లో పర్యటించారు. ఆ తర్వాత తూర్పు లద్దాఖ్‌లోని వాస్తవాధీన రేఖ(ూజ) వెంబడి నెలకొన్న ఉద్రిక్తతలు, గల్వాన్ ఘర్షణలతో ఇరు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ఈ నేపథ్యంలో సరిహద్దు సమస్యల పరిష్కారం కోసం సైనిక, దౌత్య స్థాయిలో పలు దఫాలుగా చర్చలు కొనసాగుతున్నాయి. చైనా అధ్యక్షుడి పర్యటనకు ముందు ఇరు దేశాల మధ్య దౌత్య చర్చలు మరింత వేగం పుంజుకునే అవకాశం ఉందని సమాచారం. ఈ మేరకు జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ఢోబాల్ త్వరలో చైనాలో పర్యటించే అవకాశాలూ కనిపిస్తున్నాయి. అలాగే భారత్–చైనా సరిహద్దు వ్యవహారాలపై వర్కింగ్ మెకానిజం ఫర్ కన్సల్టేషన్ అండ్ కోఆర్డినేషన్(ఔవీజజ) సమావేశం కూడా జరగనున్నట్లు విశ్వసనీయ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ మేరకు సరిహద్దు వివాదంపై ప్రత్యేక ప్రతినిధుల మధ్య త్వరలో సమావేశం నిర్వహించే అవకాశముంది. సరిహద్దు సమస్యల పరిష్కారానికి కొత్త నిపుణుల బృందం, వర్కింగ్ గ్రూప్‌ను ఏర్పాటుచేయాలని ఇటీవల ఇరు దేశాలు అంగీకరించిన నేపథ్యంలో ఈ సమావేశం ప్రాధాన్యం సంతరిచుకుంది. జిన్‌పింగ్ భారత పర్యటన ఖరారైతే.. బ్రిక్స్ సదస్సు సందర్భంగా భారత్, చైనా నాయకుల మధ్య ద్వైపాక్షిక సమావేశం జరిగే అవకాశముంది. సరిహద్దు వివాదం, ప్రాంతీయ భద్రత, ద్వైపాక్షిక వాణిజ్యం, ఆర్థిక సహకారం వంటి కీలకాంశాలు చర్చకు రావచ్చు. అయితే.. జిన్‌పింగ్ భారత పర్యటనపై ఇప్పటివరకు ఇటు ఢిల్లీ గానీ, అటు బీజింగ్ గానీ ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటనా విడుదల చేయలేదు.

# పెద్ది సుదర్శన్‌రెడ్డి మృతి పట్ల సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి

హైదరాబాద్, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మృతి పట్ల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమంలో పెద్ది సుదర్శన్ రెడ్డి పోషించిన పాత్ర చిరస్మరణీయమని సీఎం పేర్కొన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మృతి పట్ల తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సంతాపం వ్యక్తం చేశారు. ప్రజాజీవితంలో ఆయన అందించిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఆయన మరణం బాధాకరమని



పేర్కొన్నారు. పెద్ది సుదర్శన్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. వారి కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని వారి కుటుంబ సభ్యులకు ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ నాయకులు, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మృతి పట్ల టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన అకాల మరణం పట్ల ప్రగాఢ సంతాపం తెలిపారు. ప్రజల కోసం, తెలంగాణ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించిన నాయకుడి మరణం ఈ సమాజానికి తీరని లోటని కొనియాడారు. ఆయన కుటుంబ సభ్యులకు తన సానుభూతి తెలిపారు. ఈ విషాద సమయంలో ఆ కుటుంబానికి ధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# లాల్‌దర్వాజా బోనాలకు..2వేల మంది సిబ్బందితో భారీ బందోబస్తు

హైదరాబాద్, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

సిటీలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే లాల్ దర్వాజ బోనాల జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 2వేల మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈవ్ టీజింగ్, చైన్ స్నాచింగ్, జేబు దొంగతనాల నివారణకు షీ టీమ్స్, 24 గంటల క్రైం విభాగం నిఘా పెట్టారు. ట్రాఫిక్ నిర్వహణకు ప్రత్యేక ప్రణాళికలు సిద్దం చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా



అన్ని ఏర్పాట్లు చేశారు ఆలయ కమిటీ సభ్యులు, పోలీసులు. లాల్ దర్వాజ బోనాలకు భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని హైదరాబాద్ సీపీ సజ్జనార్ తెలిపారు. బోనాల ఉత్సవాలకు 2వేలమంది పోలీసులతో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. అన్ని శాఖల సమన్వయంతో బోనాల ఉత్సవాల్లో ఎలాంటి ఆటంకం లేకుండా ప్రశాంతంగా జరిగేలా చూస్తామన్నారు సీపీ సజ్జనార్. లాల్ దర్వాజ సింహవాహిని మహంకాళీ ఆలయంలో శిఖర పూజ, ధ్వజారోహణలో పాల్గొన్న సజ్జనార్ భద్రతా ఏర్పాట్లను వివరించారు.

# లక్ష్యాలను నెరవేర్చకపోతే కఠిన చర్యలు తప్పవు..

## ఆయిల్ పామ్ కంపెనీలకు తుమ్మల ఆదేశాలు

హైదరాబాద్,

: ఆయిల్ పామ్ కంపెనీలతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈరోజు(శుక్రవారం) రాష్ట్ర సచివాలయంలో జరిగిన సమావేశంలో ఆయిల్ పామ్ సాగు విస్తరణపై కీలకంగా చర్చించారు. ఆయిల్ పామ్ కంపెనీల లక్ష్యాలు, మిల్లుల నిర్మాణ పనులు తదితర అంశాలపై ప్రధానంగా చర్చించారు. ఈ సందర్భంగా అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. కంపెనీల లక్ష్యాల సాధనపై మంత్రి ఆరా తీశారు. ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ మిల్లుల పనులపై సమీక్షించారు. మిల్లుల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. రైతులకు అందుతున్న సేవలపై అధికారులను ప్రశ్నించారు. ప్రభుత్వ లక్ష్యాలను ఆయిల్ పామ్ కంపెనీలు తప్పనిసరిగా సాధించాలని స్పష్టం చేశారు. లక్ష్యాలు నెరవేర్చని కంపెనీలపై కఠిన చర్యలు తప్పవని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హెచ్చరించారు.

## పవన్‌తో మంత్రి నిమ్మల భేటీ

### ఎల్‌నినోపై ఇరు నేతల చర్చ

### ప్రత్యామ్నాయ మార్గాలు ఆలోచించాలన్న పవన్

**అమరావతి,**

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో నీటిపారుదలశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు గురువారం భేటీ అయ్యారు. సూపర్ ఎల్‌నినో పరిస్థితులపై చర్చించారు. సూపర్ ఎల్‌నినో, తద్వారా రాష్ట్రంలో నెలకొన్న సాగు నీటి సంక్షోభంపై రైతుల్లో అవగాహన కల్పించాలని పవన్ సూచించారు. రైతులతో ప్రత్యక్ష సమావేశాలు నిర్వహించి పరిస్థితులను వివరించాలన్నారు. సంక్షోభ నివారణకు ప్రత్యామ్నాయ మార్గాల అన్వేషణపై దృష్టి సారించాలని అన్నారు. ఏలేరు ప్రాజెక్టు నుంచి 1,000 క్యూసెక్కుల నీటిని విడుదల చేసినందుకు నిమ్మలకు పవన్ కల్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు. నీటి విడుదలతో పిఠాపురం, పెద్దాపురం, జగ్గంపేట రైతులకు సాగునీటి సమస్యకు ఊరట లభించిందని పవన్ అన్నారు. సూపర్ ఎల్‌నినో ప్రభావంపై గ్రామస్థాయిలో ప్రచారం చేపట్టాలని సూచించారు. ప్రతి రైతు పీఎం ఫసల్ బీమా యోజనలో చేరేలా అవగాహన కల్పించాలన్నారు. ప్రస్తుతం ప్రతి నీటి బొట్టు విలువైనదే అని... నీటి వృథాను అరికట్టాలని చెప్పారు. కాలువల్లో పూడిక తొలగింపు, నీటి గట్టుల లీకేజీల నివారణపై దృష్టి సారించాలన్నారు. కాకినాడ జిల్లా, పిఠాపురంపై ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. ఎల్‌నినోపై రైతులకు అవగాహన కల్పించడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు బాధ్యత తీసుకోవాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సూచనలు చేశారు. ఈ సందర్భంగా భుజం శస్త్రచికిత్స చేయించుకున్న పవన్‌ను మంత్రి నిమ్మల రామానాయుడు పరామర్శించారు. త్వరగా కోలుకుని ప్రజాసేవలో మరింత చురుగ్గా పాల్గొనాలని నిమ్మల ఆకాంక్షించారు.

## శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం

**కర్నూలు,**

కృష్ణా నది ఎగువ పరివాహ ప్రాంతాల నుంచి శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతోంది. జూరాల నుంచి 79,403 క్యూసెక్కుల వరద నీరు శ్రీశైలం ప్రాజెక్టుకు చేరుతోంది. శ్రీశైలం నీటిమట్టం గురువారం ఉదయం 6 గంటలకు 824.80 అడుగులు.. నీటి నిల్వ 44.6090 టీఎంసీలుగా నమోదయింది. శ్రీశైలం కుడి, ఎడమ జల విద్యుత్ కేంద్రాలలో విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించలేదు. వరద ఉధృతితో జూరాల జలాశయం కళకళలాడుతోంది. కర్ణాటకలోని ఆలమట్టి, నారాయణపూర్ ప్రాజెక్టుల నుంచి మూడు రోజులుగా దిగువకు కృష్ణా జలాలు విడుదల చేస్తుండటంతో జూరాలలో క్రమేపీ మట్టం పెరుగుతోంది. జూరాల ఇన్‌ఎ÷–లో గురువారం ఉదయం 80వేల క్యూసెక్కులుగా నమోదైంది. జలవిద్యుత్ ఉత్పత్తితో 47వేల క్యూసెక్కులు దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం జూరాల ప్రాజెక్టు పూర్తి నిల్వ సామర్థ్యం 9.66 టీఎంసీలు కాగా.. 10 గేట్లు ఎత్తి శ్రీశైలానికి నీరు విడుదల చేశారు.

## నారాయణపురం ఆనకట్టకు భారీగా వరదనీరు

**శ్రీకాకుళం,**

శ్రీకాకుళం జిల్లా బూర్జ మండలం లాభాం పంచాయతీ వద్ద నారాయణపురం అనకట్టకు భారీగా వరదనీరు వచ్చి చేరుతోంది. నాగావళి నదిపై నిర్మించిన నారాయణపురం అనకట్ట జిల్లాలోని ప్రధాన నీటివనరుల్లో ఒకటి కావడంతో దీనిపై రైతులు ఆధారపడి వ్యవసాయం చేస్తుంటారు. ఒడిశాలో వర్షాలు కారణంగా అనకట్ట వద్దకు భారీగా వరదనీరు చేరుతోంది. ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు లేక ఇబ్బంది పడుతున్న తరుణంలో అనకట్టకు సుమారు 1000 క్యూసెక్కుల నీరు చేరడం రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లోని ఏడు మండలాల్లో 37,053 ఎకరాలకు కుడి, ఎడమ ప్రధాన కాలువల ద్వారా నీరు అందుతుందని జలవనరుల శాఖ ఏఈ రామశివాజీ తెలిపారు.

## హిందుత్వ అంటే మన జీవనవిధానం

### మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు వ్యాఖ్య

**విజయవాడ,**

హిందుత్వం అంటే మతం కాదని.. జీవన విధానమని భారతదేశ మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు వ్యాఖ్యానించారు. దేశభక్తి సమాజ ఐక్యత లోపిస్తే దేశం వెనకపడుతుందని పేర్కొన్నారు. గురువారం కృష్ణా జిల్లా ఉంగుటూరు మండలం ఆత్కూరు స్వర్ణభారత్ ట్రస్ట్‌లో 'కర్మవీరులారా కదిలి రండి' గీతం ఆవిష్కరణ, విద్యార్థులతో మాటామంతిలో పాల్గొని వెంకయ్యనాయుడు ప్రసంగించారు. మంచి గీతాలు వినాలని, తద్వారా స్ఫూర్తిని పొందాలని వెంకయ్యనాయుడు పిలుపునిచ్చారు. వందేమాతరం గీతం మనందరికీ సమాధానమని తెలిపారు. అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కంకణం కట్టుకోవాలని సూచించారు. శక్తివంతమైన భారత్ కావాలంటే యువతి, యువకుల పాత్రే కీలకమని ఉద్ఘాటించారు. మొబైల్ ఫోన్, యూట్యూబ్‌లపై యువత ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారని చెప్పుకొచ్చారు. యువత మంచి గురువును ఎంచుకోవాలని, విజ్ఞానాన్ని అందించే పుస్తకాలను ఎక్కువగా చదవాలని సూచించారు. యువత తమ భవిష్యత్తును తామే నిర్దేశించుకునే స్థాయికి ఎదగాలని వెంకయ్యనాయుడు పేర్కొన్నారు.

## ఎండల తీవ్రతకు పెరిగిన విద్యుత్ డిమాండ్

### హైదరాబాద్‌లో ఉష్ణోగ్రతలతో ఉక్కిరిబిక్కిరి

**హైదరాబాద్,**

ఎండల ప్రభావంతో గ్రేటర్ హైదరాబాద్‌లో విద్యుత్ డిమాండ్ భారీగా నమోదవుతోంది. అధిక ఉష్ణోగ్రతలతో ఏసీలు, కూలర్ల వాడకం పెరిగిందని విద్యుత్‌శాఖ అధికారులు చెబుతున్నారు. గతేడాది జూలై రెండు వారాల్లో రోజువారీ విద్యుత్ వినియోగం 61–71 మిలియన్ల యూనిట్ల ఉండగా, ఈ ఏడాది జూలై 11 తేది నాటికి 71–82 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం నమోదవు తోంది. నగరంలో సాధారణం కంటే 4–5 డిగ్రీలు అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రాబోయే వారం రోజుల్లో ఉష్ణోగ్రతలు మరో 2–3 డిగ్రీలు పెరిగే అవకాశాలుంటాయని వాతావరణశాఖ అధికారులు చెబుతున్నారు. హైదరాబాద్ జిల్లాలో సోమవారం గరిష్ఠంగా 36.7 డిగ్రీలు, కనిష్ఠం – 25.4 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. దీంతో భానుడి భగ.. భగలకు నగరవాసులు అల్లాడిపోతున్నారు. వర్షాకాలం లోనూ వేసవి తరహాలో పగటి ఉష్ణోగ్రతలు నమోదవుతుండటంతో నగరవాసులు ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఎల్‌నినో ప్రభావంతో జిల్లాలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. జూన్ 1 నుంచి జూలై 13 వరకు హైదరాబాద్ జిల్లాలో సాధారణంగా 175 మిల్లిమీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా, 100.1 మిల్లిమీటర్ల వర్షపాతం మాత్రమే నమోదైంది. ఇది సాధారణం కంటే 43 శాతం తక్కువని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. రంగారెడ్డి జిల్లాలో సాధారణం కంటే 26 శాతం, మేడ్చల్– మల్కాజిగిరిలో 54 శాతం తక్కువ వర్షపాతం నమోదైంది. రాష్ట్రవ్యాప్తంగా 28 తక్కువ వర్షపాతం ఈ సీజన్‌లో నమోదైంది. మరో వారం రోజులు భారీ వర్ష సూచనలు కన్పించడం లేదని బేగంపేట సీనియర్ వాతావరణశాఖ అధికారి జీఎన్‌ఆర్ఎస్ శ్రీనివాస్ తెలిపారు. ప్రస్తుతం సాధారణం కంటే 3–4 డిగ్రీలు అధిక ఉష్ణోగ్రతలు నగరంలో నమోదవుతున్నాయి. మరో 2–3 డిగ్రీలు పెరిగే అవకాశం ఉంది.

# ఉత్తర తెలంగాణ జిల్లాల్లో భారీ వర్షాలు

### పొంగిపొర్లుతున్న వాగులు వంకలు

### ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరి, ప్రాణహిత నదులు

### మేడిగడ్డ వద్ద వరద ఉధృతితో 85 గేట్లు ఎత్తివేత

### శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు పెరిగిన వరద ఉధృతి

### కడెం జలాశయానికి భారీగా వరదనీరు చేరిక

### భద్రాచలం వద్ద పెరుగుతున్న గోదావరి మట్టం

### ములుగు జిల్లా బొగత జలపాతం సందర్శన నిలిపివేత

**హైదరాబాద్,**

వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం కారణంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురుస్తున్నాయి. అలాగే రానున్న మరో మూడు రోజుల పాటు తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. తెలంగాణ వ్యాప్తంగా గత కొన్ని రోజులుగా ఎడతెరపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాలకు నదులు, ఉపనదులు పొంగిపొర్లుతున్నాయి. ముఖ్యంగా తెలంగాణ, మహారాష్ట్రల్లోని ఎగువ ప్రాంతాల్లో వర్షాపాతం తీవ్రమవడంతో గోదావరి, ప్రాణహిత నదులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. దీంతో రాష్ట్రంలోని పలు కీలకమైన నీటిపారుదల ప్రాజెక్టుల్లోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతుండటంతో జలాశయాలు సంతరించుకుంటున్న జలకళ రైతుల్లోనూ, ప్రజల్లోనూ తీవ్ర ఆనందాన్ని నింపుతోంది. నిజామాబాద్ జిల్లాలోని ప్రతిష్టాత్మక శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు వరద ఉధృతి క్రమంగా పెరుగుతోంది. ప్రస్తుతం జలాశయంలోకి 12,900 క్యూసెక్కుల ఇన్ ఫ్లో వస్తుండగా, ప్రాజెక్టు నీటి నిల్వ 17.103 టీఎంసీలకు చేరింది. కాకతీయ కాలువ ద్వారా దిగువకు 300 క్యూసెక్కుల నీటి విడుదల కొనసాగుతోంది. అలాగే, నిర్మల్ జిల్లాలోని సారంగాపూర్ మండలంలో ఉన్న స్వర్ణ ప్రాజెక్టుకు ఉదయం వేళకు నీటి సామర్థ్యం అర టీఎంసీ దాటి, ఇన్ ఫ్లో దాదాపు 10 వేల క్యూసెక్కులకు చేరింది. నిర్మల్ జిల్లాకే తలమానికమైన కడెం ప్రాజెక్టుకు వరద నీరు విపరీతంగా పోటెత్తుతోంది. ఉదయం 11:00 గంటల సమయానికి కడెం ప్రాజెక్టుకు ఏకంగా 77,442 క్యూసెక్కుల భారీ ఇన్ ఎ÷–లో నమోదు కాగా, పరిస్థితికి అనుగుణంగా అధికారులు 6 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ఇక జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం వద్ద ప్రాణహిత, గోదావరి ఉభయ నదులు పరవళ్లు తొక్కుతూ ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. అక్కడ నీటిమట్టం 6.320 మీటర్ల ఎత్తులో మెట్ల వద్దకు చేరడంతో తీరం కొత్త రూపు సంతరించుకుంది. గోదావరి జలాలు పోటెత్తడంతో కాళేశ్వరం ప్రాజెక్ట్ లోని మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్ కి ఇన్ ఫ్లో భారీగా పెరిగింది. ఎన్డీఎస్ఏ సూచనలను పాటిస్తూ అధికారులు బ్యారేజ్ కి చెందిన మొత్తం 85 గేట్లను ఎత్తి ఉంచారు. ప్రస్తుతం అక్కడ ఇన్‌ఫ్లో, అవుట్ ఫ్లో సమంగా 1,01,530 క్యూసెక్కులుగా కొనసాగు తుండటంతో గోదావరి ప్రవాహం దిగువకు వేగంగా పయనిస్తోంది. ప్రాజెక్టుల్లో క్రమంగా నీటి నిల్వలు పెరుగుతుండటంతో నీటిపారుదల శాఖ అధికారులు పరిస్థితిని నిరంతరం సమీక్షిస్తున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురియ నుండటంతో 9 జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. ఉమ్మడి కరీంనగర్, భూపాలపల్లి, ములుగు జిల్లాలకు భారీ వర్షాల నేపథ్యంలో 6 జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. భారీ వర్షాలకు ఉత్తర తెలంగాణతో పాటు నిజామాబాద్ జిల్లాలోని చెరువులు, కుంటలు అలుగుపోస్తున్నాయి. వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. వర్షాలను దృష్టిలో పెట్టుకొని జగిత్యాల జిల్లాలో పాఠశాలలకు సెలవను ప్రకటించారు. ఈ సీజన్‌లో తొలిసారిగా జూరాల ప్రాజెక్ట్ గేట్లను ఎత్తి దిగువకు నీటిని వదలారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. భద్రాచలం వద్ద గోదావరి ప్రవాహం క్రమంగా పెరుగుతోంది. ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద నీటితోపాటు, పరివాహక ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు గోదావరిలో నీటిమట్టం పెరుగుతోంది. గురువారం ఉదయానికి 27 అడుగులకు జైనూరు మండలాల్లో రాత్రి నుంచి కురుస్తున్న వర్షానికి నర్సాపూర్, శాంతాపూర్ వాగులు పొంగాయి. దీంతో ఆయా ప్రాంతాలకు రాకపోకలు నిలిచిపోయాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం అంబటిపల్లి గ్రామంలో ఉన్న మేడిగడ్డ బ్యారేజ్‌కి వరద ప్రవాహం పోటెత్తుతుంది. గురువారం బ్యారేజ్ వద్ద 81,060 క్యూసెక్కుల వరద ప్రవాహం రాగా బ్యారేజ్‌లోని 85 గేట్లు ఎత్తి అంతే మొత్తంలో వరదనీటిని భారీ నీటిపారుదల శాఖ అధికారులు దిగువకు విడుదల చేస్తున్నారు. గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా బ్యారేజీకి వరద ప్రవాహం మరింత పెరుగుతుందని, లోతట్టు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. అవసరమైతే తప్ప బయటకు రావొద్దని హెచ్చరించారు. ములుగు జిల్లా వాజేడు మండలం లో కురుస్తున్న భారీ వర్షానికి చీకుపల్లి అటవీప్రాంతంలో ఉన్న తెలంగాణ నయాగర బొగత



చేరింది. నీటిమట్టం ఇంకా పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. నిర్మల్ జిల్లా వ్యాప్తంగా వర్షాలు దంచికొడుతున్నాయి. భారీ వర్షాలకు కడెం ప్రాజెక్టుకు వరద పోటెత్తున్నది. దీంతో అప్రమత్తమైన ప్రాజెక్టు అధికారులు ప్రాజెక్టు 6 వరద గేట్లు ఎత్తి దిగువకు నీటిని వదులుతున్నారు. ఇన్ ఫ్లోగా ప్రాజెక్టులోకి 77,442 క్యూసెక్కుల వరదనీరు వచ్చి చేరుతుండటంతో ప్రాజెక్టు 6 వరద గేట్లు 10 ఫీట్లు గేట్లు ఎత్తి అవుట్ ఎ÷–లోగా 67, 000 క్యూసెక్కుల నీటిని దిగవనున్న గోదావరిలోకి అధికారులు వదులుతున్నారు. కడెం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 700 అడుగులు 3.495 టీఎంసీలు కాగా ప్రస్తుత నీటి మట్టం 693.725 అడుగులు 2.212 టీఎంసీలలో ప్రాజెక్టు నీటి సామర్థ్యం కొనసాగుతుంది. కడెం ప్రాజెక్టు పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రవాహ ప్రాంతాలకు ఎవరు కూడా వెళ్లకూడదని ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ప్రవీణ్ కుమార్ సూచించారు. కడెం ప్రాజెక్టు ఎగువ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అవసరమైతేనే బయటకు రావాలని అధికారులు కోరారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. చెరువులు మత్తడి పారుతున్నాయి. ఆదిలాబాద్ సహా ఇంద్రవెల్లి, తలమడుగు మండలాల్లో భారీ వర్షం కురుస్తోంది. ఉట్నూరు, నార్నూరు, జలపాతం ఉప్పొంగింది. జలపాతం ముందు ఉన్న సెల్ఫీ వ్యూ పాయింట్‌పై నుంచి స్విమ్మింగ్ పూల్ మీదుగా ఉధృతంగా ప్రవహించింది. దీంతో బొగత సందర్శనకు అటవీశాఖ అధికారులు మధ్యాహ్నం నుంచి అనుమతి నిలిపివేశారు. తాము టికెట్ తీసుకొని లోపలకు వెళ్లగా అనుమతి లేదని బయటకు పంపించారని, టికెట్ డబ్బులు ఇవ్వాలని అడిగినా అధికారుల నుంచి సమాధానం కరువైందని కొందరు పర్యాటకులు ఆరోపించారు. ఈ విషయంపై ఇన్‌చార్జి రేంజ్ అధికారి నరేందర్‌ను అడగగా అలాంటిదేమీ లేదని, జలపాతం వీక్షించిన తర్వాతే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బయటకు పంపించామని తెలిపారు. ఉదయం 6 గంటల వరకు రాష్ట్ర వ్యాప్తంగా నమోదయిన వర్షపాతం వివరాలు ఇలావున్నాయి. వాజేడులో అత్యధికంగా వాజేడులో 16.5 సెం.మీ. ఏటూరునాగారం, 15.2, సర్వాయిపేటలో 14.3, జైపూర్‌లో 14 సెం.మీ, బెజ్జూరులో 14, సెం.మీ., కన్నాయిగూడెంలో 13 సెం.మీ., వెంకటాపురం, 12.6, ముత్తారం, మహదేవ్‌పూర్ లో 12.2 సెం.మీ., నస్పూర్ 11.8 సెం.మీ. ఆసిఫాబాద్‌లో 11.3 సెం.మీ., సింగరేణి(రెబ్బన)లో 11.2 సెం.మీ., కాగజ్‌నగర్, మేడారంలో 10.6 సెం.మీ., సిర్పూర్(టి)లో 10.5 సెం.మీ., కౌతాలంలో 104, కాటారంలో 10.3, నెన్నెలలో 10.3 సెం.మీ. వర్షపాతం నమోదయింది.

## అవినీతి అధికారుల గుండెల్లో రైళ్లు

### వరుసపెట్టి దాడులు చేస్తున్న ఎసిబి

### వందల కోట్లలో అక్రమాస్తుల గుర్తింపు

**హైదరాబాద్,**

రాష్ట్రంలో అవినీతి నిరోధక శాఖ మరోమారు కొరడా ఝుళిపిస్తోంది. ఇటీవలి కాలంలో వరుసపెట్టి పెద్దపెపద్ద చేపలను పట్టేస్తోంది. చిన్నాచితక కేసులు నమోదు అవుతున్నా, పెద్ద చేపల విషయంలో ఎసిబి పక్కాగా సమాచారం సేకరించి దాడులు చేస్తోంది. దాడుల్లో వందల కోట్ల ఆస్తులను గుర్తించి సీజ్ చేస్తోంది. అవినీతి పట్ల ప్రభుత్వం కూడా కఠినవైఖరి అవలంబిస్తున్న సంకేతాలు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా ప్రజలతో నిత్యం సంబంధం ఉండే శాఖల్లో అవినీతి ఎక్కువగా ఉందనే ఆరోపణల నేపథ్యంలో అవినీతి నిరోధక శాఖ ఆయా శాఖల అధికారులపై దృష్టి కేంద్రీకరించింది. ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్‌కు వచ్చిన ఫిర్యాదులు, ఇంటెలిజెన్స్, విజిలెన్స్ విభాగాల నుంచి అందిన సమాచారం ఆధారంగా ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టిన 100 మంది అధికారులపై నిఘా కొనసాగుతోంది. ఇప్పటికే 65 మంది అధికారులపై ప్రాథమిక స్థాయిలో సమాచారం సేకరించినట్లు ప్రచారం జరుగుతోంది. ఏసీబీ దృష్టిలో అత్యధికంగా రెవెన్యూ, పోలీస్, జీహెచ్ఎంసీ, ఆర్టీఏ, విద్యుత్ శాఖలకు చెందిన అధికారులు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ శాఖలు ప్రజలకు నేరుగా సేవలు అందించే విభాగాలు కావడంతో లంచాలు, అక్రమ లావాదేవీలకు అవకాశాలు ఎక్కువగా ఉంటాయని గతంలో వచ్చిన ఆరోపణలు సూచించాయి. కేవలం ఫిర్యాదుల ఆధారంగా కాకుండా గత ఆరు నెలలుగా అనుమానిత అధికారుల ఆర్థిక లావాదేవీలు, స్థిరాస్తులు, బ్యాంకు ఖాతాలు, కుటుంబ సభ్యుల పేర్లపై ఉన్న ఆస్తులు, బినామీ లావాదేవీలు వంటి అంశాలపై ఏసీబీ నిఘా పెట్టినట్లు సమాచారం. దీని కోసం వీడియో రికార్డింగ్‌లు, డాక్యుమెంటరీ ఆధారాలు, రిజిస్ట్రేషన్ వివరాలు, బ్యాంకింగ్ లావాదేవీలు వంటి సాక్ష్యాలను సేకరిస్తున్నట్లు తెలుస్తోంది. పక్కా ఆధారాలు లభించిన తర్వాతే దాడులు, కేసులు నమోదు చేసే విధానాన్ని ఏసీబీ అనుసరిస్తోంది. ఇటీవలి కాలంలో ఆదాయానికి మించిన ఆస్తులు కేసుల్లో పలువురు ప్రభుత్వ అధికారులపై కేసులు నమోదు చేసిన ఏసీబీ ఇప్పటికే 10 మందిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచినట్లు సమాచారం. ఈ చర్యలు మిగతా అధికారుల్లోనూ ఆందోళన కలిగిస్తున్నాయి. అవినీతిని ఏ మాత్రం ఉపేక్షించబోమని ఇప్పటికే పలుమార్లు ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం ఏసీబీకి స్వేచ్ఛ ఇచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. శిక్షలు కఠినంగా ఉంటేనే మిగతా అధికారులకు హెచ్చరికగా నిలుస్తాయని ప్రభుత్వ పెద్దలు కూడా అభిప్రాయపడినట్లు సమాచారం. అవినీతిని అరికట్టడంలో ప్రజల భాగస్వామ్యం కూడా అత్యంత ముఖ్యమైనది. లంచం డిమాండ్ చేసిన అధికారులు లేదా అక్రమాస్తులపై విశ్వసనీయ సమాచారం ఉంటే ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ లేదా ఇతర అధికారిక మార్గాల ద్వారా ఫిర్యాదు చేయాలని అధికారులు తరచూ సూచిస్తున్నారు. అవినీతి కేసుల్లో దాడులు నిర్వహించడం ఒక దశ మాత్రమే. అనంతరం ఆస్తుల మూలాలను నిరూపించడం, కోర్టులో బలమైన సాక్ష్యాలను సమర్పించడం, చివరకు శిక్షలు పడేలా చేయడం మరింత కీలకమైన పక్రియ. గతంలో కొన్ని కేసులు సాక్ష్యాల లేమితో బలహీనపడిన సందర్భాలు కూడా ఉన్నాయి. అందువల్ల ఈసారి పక్కా ఆధారాలతోనే ముందుకు వెళ్లాలని ఏసీబీ భావిస్తున్నట్లు తెలుస్తోంది.

## ఆహార కల్తీపై మహారాష్ట్రలో ఉక్కుపాదం

### ఎఫ్‌డీఏ తనిఖీల భయంతో వణికిన పాలవ్యాపారులు

### వందల లీటరల్ పాలు మురుగు కాలువల్లో పారబోసిన వైనం

**ముంబై,**

మహారాష్ట్రలోని సతారా జిల్లా మాన్ తాలూకాలో ఎఫ్‌డీఏ అధికారులు తనిఖీలు నిర్వహించనున్నారనే ప్రచారం కలకలం రేపింది. దీంతో భయాందోళనకు గురైన కొందరు పాల డెయిరీ నిర్వాహకులు వందల లీటర్ల పాలను రోడ్లపై, మురుగు కాలువల్లో పారబోశారు. ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో ఈ ఘటన చర్చనీయాంశంగా మారింది. ఇటీవల మహారాష్ట్ర ఎఫ్‌డీఏ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన తుకారాం ముండే.. ఆహార కల్తీ, నాణ్యత లోపాలపై కఠిన చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో ఈ ఘటన చోటుచేసుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. స్థానిక మీడియా కథనాల ప్రకారం.. మాన్ తాలూకాలోని గ్రామాల్లో యథావిధిగా పాల సేకరణ కొనసాగుతోంది. అయితే, మధ్యాహ్నం సమయంలో ఎఫ్‌డీఏ అధికారులు పాల డెయిరీలు, పాల సేకరణ కేంద్రాల్లో తనిఖీలు నిర్వహిస్తున్నారనే ప్రచారం వేగంగా వ్యాపించింది. పాల నమూనాలను పరీక్షించి లోపాలు తేలితే కఠిన చర్యలు తీసుకుంటారనే భయంతో కొందరు పాల డెయిరీ నిర్వాహకులు ఆందోళనకు గురయ్యారు. నేపథ్యంలోనే పాల సేకరణ వాహనంలో ఉన్న వందల లీటర్ల పాలను రోడ్డు పక్కన, సమీపం లోని మురుగు కాలువలో పారబోశారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. రోడ్లపై పాల ప్రవాహం కనిపించిన దృశ్యాలు చూసి స్థానికులు ఆశ్చర్యానికి గురయ్యారు. ఈ ఘటనతో పాల నాణ్యతపై పలు ప్రశ్నలు తలెత్తుతున్నాయి. పాలను ఎందుకు పారబోశారు. పాలలో ఏవైనా నాణ్యత సమస్యలు ఉన్నాయా. పాల సేకరణ కేంద్రాల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తున్నారా? అనే అంశాలపై సమగ్ర విచారణ జరిపి, నిజానిజాలను వెల్లడించాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు.

PRGI NO: TGTEL/25/A5314
అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక
ఎడిటర్ : లింగం రాజయ్య
బ్యూరో చీఫ్ : గిరవెన రాకేష్

# సంపాదకీయం...

## ఉద్యమాలే ప్రజాస్వామ్యానికి రక్షణ కవచం

భారతదేశ చరిత్రను ఒక్కసారి తిరగేస్తే ఒక విషయం స్పష్టంగా కనిపిస్తుంది. దేశంలో ఎప్పుడు పెద్ద మార్పులు వచ్చినా.. సామాజిక సంస్కరణలు చోటు చేసుకున్నా.. ప్రజాస్వామ్య విలువలు ప్రమాదంలో పడినప్పుడు వాటిని కాపాడేందుకు ముందుకు వచ్చినా.. ప్రతి సందర్భంలో విద్యార్థి సమాజం కీలక పాత్ర పోషించింది. యువతలోని ఆవేశం, ఆలోచన, ఆదర్శం, సమాజం పట్ల బాధ్యత.. ఇవన్నీ కలిసినప్పుడే విద్యార్థి ఉద్యమాలు రూపుదిద్దుకుంటాయి.అందుకే విద్యార్థి ఉద్యమాలు కేవలం కళాశాలల గోడల మధ్య జరిగే నిరసనలు కావు. అవి దేశ భవిష్యత్తును నిర్దేశించే శక్తులు. విద్యార్థి అంటే కేవలం పరీక్షలు రాసే వ్యక్తి కాదు. రేపటి పౌరుడు. రేపటి శాస్త్రవేత్త. రేపటి ఉపాధ్యాయుడు. రేపటి న్యాయమూర్తి. రేపటి పరిపాలకుడు. రేపటి ప్రజాప్రతినిధి. అలాంటి విద్యార్థి తన భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని భావించినప్పుడు ఉద్యమం చేయడం సమాజం పట్ల అతని బాధ్యత కూడా.భారతదేశంలో స్వాతంత్ర్య ఉద్యమం నుంచి మొదలుకొని నేటి వరకు విద్యార్థుల పాత్ర అత్యంత కీలకంగా నిలిచింది. మహాత్మా గాంధీ ఇచ్చిన పిలుపుకు స్పందించి వేలాది మంది విద్యార్థులు తమ చదువులను పక్కనపెట్టి స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్నారు. అత్యవసర పరిస్థితి (ఎమర్జెన్సీ) కాలంలో ప్రజాస్వామ్య హక్కులు కాలరాసినప్పుడు కూడా విద్యార్థులే ముందుండి పోరాడారు. తెలంగాణ చరిత్రలో కూడా విద్యార్థుల పాత్రను విస్మరించలేం. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో విశ్వవిద్యాలయాలు ఉద్యమ కేంద్రాలుగా మారాయి. వేలాది మంది విద్యార్థులు తమ చదువులు, ఉద్యోగ అవకాశాలను పక్కనపెట్టి రాష్ట్ర సాధన కోసం పోరాటం చేశారు. వారి త్యాగాలు, ఆవేదన, పోరాట పటిమ లేకపోయి ఉంటే తెలంగాణ ఆవిర్భావ చరిత్ర మరోలా ఉండేదనే విషయాన్ని ఎవరూ ఖండించలేరు. +వశీస్త్రతీఘుజూష్ట్రఋష=వటవతీవఅష్ఛవఇటీవలి కాలంలో దేశాన్ని తీవ్రంగా కలవరపరిచిన అంశం పోటీ పరీక్షల పేపర్ లీకేజీలు. ముఖ్యంగా నీట్, ఇతర జాతీయ స్థాయి పరీక్షల్లో చోటుచేసుకున్న లీకేజీలు లక్షలాది మంది విద్యార్థుల ఆశలను దెబ్బతీశాయి. ఒక విద్యార్థి పోటీ పరీక్ష కోసం రెండు, మూడు, నాలుగు సంవత్సరాలు శ్రమిస్తాడు. రోజుకు పది గంటలు, పన్నెండు గంటలు చదువుతాడు. కుటుంబం అప్పులు చేసి కోచింగ్‌కు పంపిస్తుంది. తల్లిదండ్రులు తమ జీవిత పొదుపులన్నీ పిల్లల చదువుల కోసం ఖర్చు చేస్తారు. చివరకు పరీక్ష రాసే సమయానికి ప్రశ్నపత్రం ముందే బయటకు వచ్చిందని తెలిసినప్పుడు ఆ విద్యార్థి మనసులో కలిగే వేదనను మాటల్లో చెప్పలేం. పేపర్ లీకేజీ అంటే కేవలం ఒక పరీక్ష రద్దు కావడం కాదు. అది లక్షలాది మంది విద్యార్థుల కష్టం మీద నీళ్లు చల్లడం. నిజాయితీగా చదివిన విద్యార్థికి అన్యాయం చేయడం. ప్రతిభను అవమానించడం. దేశ విద్యా వ్యవస్థపై ప్రజల నమ్మకాన్ని దెబ్బతీయడం. ఈ పరిస్థితుల్లో విద్యార్థులు దేశవ్యాప్తంగా నిరసనలకు దిగారు. ఢిల్లీతో పాటు పలు రాష్ట్రాల్లో శాంతియుత ఆందోళనలు నిర్వహించారు. పరీక్షా వ్యవస్థలో పారదర్శకత తీసుకురావాలని డిమాండ్ చేశారు. ప్రత్యేకంగా ఢిల్లీలో నిర్వహించిన 'చలో పార్లమెంట్' కార్యక్రమం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. వేలాదిమంది విద్యార్థులు ఒకే వేదికపై చేరి తమ ఆవేదనను వ్యక్తం చేశారు. పోలీసులు అడ్డుకున్నా.. లాఠీచార్జీలు చేసినా.. గాయాలైనా.. వెనక్కి తగ్గకుండా ప్రజాస్వామ్యబద్ధంగా తమ నిరసనను కొనసాగించారు. వారి డిమాండ్లు వ్యక్తిగత ప్రయోజనాల కోసం కావు. పరీక్షల నిర్వహణలో పారదర్శకత, విద్యార్థుల కష్టానికి న్యాయం జరగాలని. విద్యార్థి ఉద్యమాలను అణచివేయడం సమస్యకు పరిష్కారం కాదు. వారి మాట వినడం, వారి ఆందోళనలను అర్థం చేసుకోవడం, వ్యవస్థలోని లోపాలను సరిదిద్దడం ప్రభుత్వాల బాధ్యత. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు ఎంత ముఖ్యమో.. ఆ ప్రశ్నలకు సమాధానం చెప్పే బాధ్యత కూడా అంతే ముఖ్యమైనది.

# ఉపాధి, ఉద్యోగాల కల్పనపై సీఎం దృష్టి

### టామ్‌కాంకు కొత్త బాధ్యతలు అప్పగింత
### డ్రైవింగ్, విదేశీ ఉద్యోగాలకు ప్రత్యేక శిక్షణ
### స్కిల్ యూనివర్సిటీలో రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు
### అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్,


టామ్‌కాంకు కొత్త బాధ్యతలు అప్పగిస్తున్నట్లు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. పాస్‌పోర్టు నుంచి ఉద్యోగం వరకు సేవలు అందజేయాలని సూచించారు. విదేశీ ఉద్యోగాల కోసం టామ్‌కాం, మ్యాన్‌పవర్ కంపెనీలతో ఒప్పందాలు చేసుకున్నట్లు తెలిపారు. యువత ఉపాధి, నైపుణ్యాలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో యువత ఉపాధి, నైపుణ్యాలపై శక్తి శాఖ అధికారులతో సీఎం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులకు పలు అంశాలపై కీలక ఆదేశాలు జారీ చేశారు. విదేశాలకు వెళ్లే కార్మికుల పూర్తి వివరాలను నమోదు చేయాలని సీఎం మార్గనిర్దేశం చేశారు. టామ్‌కాంకు మాజీ ఐఎఫ్‌ఎస్ అధికారిని సీఈవోగా నియమిస్తామని అన్నారు. డ్రైవింగ్, విదేశీ ఉద్యోగాలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. జర్మన్, జపనీస్, కొరియన్ సహా విదేశీ భాషలకు ప్రత్యేక విభాగం ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. బ్లూ కాలర్ ఉద్యోగ శిక్షణార్థులకు స్కాలర్‌షిప్‌లపై అధ్యయనం చేయాలని సీఎం సూచించారు. ఇంజినీరింగ్, ఐటీఐ, పాలిటెక్నిక్ విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లు ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. ఏటీసీల్లో ఈవీ సర్వీసింగ్, డ్రోన్ టెక్నాలజీ కోర్సులు ప్రవేశపెడతామని చెప్పుకొచ్చారు. నర్సుల గ్లోబల్ డిమాండ్‌కు అనుగుణంగా కొత్త నర్సింగ్ కళాశాలలు ఏర్పాటు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామితో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.





అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక

# ఆట



## సత్తా చాటిన హర్జిందర్ కౌర్, గుల్వీర్ సింగ్

కామన్వెల్త్ క్రీడల్లో హర్జిందర్ కౌర్, గుల్వీర్ సింగ్ రజతం గెలుచుకున్నారు. భారత బాక్సర్లు ముందంజ వేసి, మరిన్ని పతకాలను ఖాయం చేసుకున్నారు. గ్లాస్గో వేదికగా జరుగుతున్న కామన్వెల్త్ గేమ్స్‌లో ఆరవ రోజు భారత క్రీడాకారులు అద్భుతమైన ప్రదర్శన కనబరిచారు. ప్రతికూల పరిస్థితులను అధిగమించి వెయిట్‌లిఫ్టర్ హర్జిందర్ కౌర్, లాంగ్-డిస్టెన్స్ రన్నర్ గుల్వీర్ సింగ్ దేశానికి రెండు అత్యుత్తమ రజత పతకాలను అందించారు. అదే సమయంలో ముగ్గురు భారత బాక్సర్లు సెమీఫైనల్స్‌లోకి అడుగుపెట్టి, భారత్‌కు మరో మూడు పతకాలను ఖాయం చేశారు. మహిళల 69 కేజీల వెయిట్‌లిఫ్టింగ్ విభాగంలో 5 అడుగుల 3 అంగుళాల ఎత్తు ఉన్న హర్జిందర్ కౌర్ తన కెరీర్‌లోనే అత్యుత్తమ ప్రదర్శనను నమోదు చేసింది. ఆమె స్నాచ్ విభాగంలో ముందుగా 99 కేజీలు ఎత్తి ఆ తర్వాత దానిని 101 కేజీలకు మెరుగుపరుచుకుంది. క్లీన్ అండ్ జెర్క్‌లో కూడా 123 కేజీలు, 126 కేజీలు ఎత్తి గేమ్స్ రికార్డులను బద్దలు కొట్టింది. మొత్తంగా 227 కేజీల బరువును విజయవంతంగా ఎత్తి, భారత్‌కు వెయిట్‌లిఫ్టింగ్‌లో ఏడవ పతకాన్ని అందించింది. అయితే, కెనడాకు చెందిన షార్లెట్ సిమోనో మొత్తం 240 కేజీల బరువును ఎత్తి ఆధిపత్యం చెలాయించి స్వర్ణం గెలుచుకుంది. పురుషుల 10,000 మీటర్ల పరుగు పందెంలో ఆసియా క్రీడల కాంస్య పతక విజేత గుల్వీర్ సింగ్ సంచలనం సృష్టించాడు. భారీ వర్షం, ట్రాక్ నిండా నీరు ఉన్నప్పటికీ అద్భుతమైన పోరాట పటిమ కనబరిచాడు. 27 నిమిషాల 49.78 సెకన్ల వ్యవధిలో రేసును పూర్తి చేసి, స్వర్ణ పతక విజేత కై రాబిన్సన్ (27:48.93) కంటే కేవలం 0.85 సెకన్ల వెనుకంజలో నిలిచి రజత పతకం సాధించాడు. కామన్వెల్త్ గేమ్స్‌లో ఈ ఈవెంట్‌లో పతకం సాధించిన తొలి భారతీయుడిగా గుల్వీర్ సింగ్ సరికొత్త చరిత్రను లిఖించాడు. మహిళల 60 కేజీల విభాగంలో ఆసియా ఛాంపియన్ ప్రియా ఘంఘాస్ ఆతిథ్య క్రీడాకారిణి నియామ్ మిచెల్‌పై 4-1 తేడాతో అద్భుతమైన కమ్‌బ్యాక్ విజయాన్ని సాధించింది. 54 కేజీల విభాగంలో ప్రీతి పవార్ 5-0 తేడాతో నికోల్ క్లైడ్‌ను, పురుషుల 55 కేజీల విభాగంలో జదుమణి సింగ్ జాంబియా బాక్సర్‌ను మట్టికరిపించి సెమీఫైనల్స్‌కు దూసుకెళ్లారు. దీని ద్వారా భారత్‌కు కనీసం 3 పతకాలు ఖరారయ్యాయి. క్వార్టర్ ఫైనల్స్‌లో పర్వీన్ హుడా (2-3), కపిల్ పోఖారియా (90 కేజీలు) తీవ్రంగా పోరాడి ఓటమి పాలయ్యారు.

## వన్డే ఫార్మాట్‌లో గిల్ మళ్లీ నంబర్ 1

అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ తాజాగా విడుదల చేసిన వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో భారత టెస్ట్, వన్డే కెప్టెన్ శుభ్‌మన్ గిల్ అదరగొట్టాడు. ఈ నెలలో ఇంగ్లండ్‌తో జరిగిన మూడు వన్డేల సిరీస్‌లో రెండు హాఫ్ సెంచరీలు సాధించిన గిల్.. ఒక స్థానం మెరుగుపరుచుకుని మళ్లీ నంబర్ 1 స్థానానికి చేరుకున్నాడు. ప్రస్తుతం గిల్ ఖాతాలో 801 రేటింగ్ పాయింట్లు ఉన్నాయి. 794 పాయింట్లతో న్యూజిలాండ్ ఆటగాడు డారిల్ మిచెల్ రెండో స్థానానికి పడిపోయాడు. భారత స్టార్లు విరాట్ కోహ్లీ (767), రోహిత్ శర్మ (758) వరుసగా మూడు, నాలుగు స్థానాల్లో కొనసాగుతున్నారు. టీ20 బ్యాటింగ్ ర్యాంకింగ్స్ విషయానికి వస్తే 15 ఏళ్ల బిహార్ కుర్రాడు వైభవ్ సూర్యవంశీ అద్భుతం చేశాడు. జింబాబ్వేతో జరిగిన మూడు టీ20ల సిరీస్‌లో అద్భుతంగా రాణించి 151 పరుగులు చేయడమే కాకుండా 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డును గెలుచుకున్నాడు. ఈ ప్రదర్శనతో ఏకంగా 230 స్థానాలు ఎగబాకిన వైభవ్, ప్రస్తుతం 536 రేటింగ్ పాయింట్లతో 48వ స్థానంలో నిలిచినట్లు న్యూస్18 ఇంగ్లీష్ కథనం పేర్కొంది. మరో భారత ఆటగాడు ఇషాన్ కిషన్ 910 పాయింట్లతో టీ20 ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. జింబాబ్వేపై 60 పరుగులతో అజేయంగా నిలిచిన భారత వైస్ కెప్టెన్ తిలక్ వర్మ రెండు స్థానాలు పైకి ఎగబాకి ఆరో స్థానానికి చేరుకోగా, నిరాశపరిచిన అభిషేక్ శర్మ ఒక స్థానం కోల్పోయి మూడో స్థానానికి పడిపోయాడు. టెస్టు బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో వెస్టిండీస్‌తో జరిగిన తొలి టెస్టులో అజేయంగా అర్ధశతకం సాధించిన పాకిస్థాన్ కొత్త కెప్టెన్ బాబర్ ఆజం నాలుగు స్థానాలు మెరుగుపరుచుకున్నాడు. బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో పాక్ బౌలర్ మహ్మద్ అబ్బాస్ తొమ్మిది స్థానాలు ఎగబాకి 17వ స్థానానికి చేరుకోగా, వెస్టిండీస్ పేసర్ జేడెన్ సీల్స్ ఐదు స్థానాలు మెరుగుపరుచుకుని 24వ ర్యాంకుకు చేరుకున్నాడు. విండీస్ బౌలర్ షమర్ జోసెఫ్ ఆరు స్థానాలు కిందకు పడిపోయాడు. టీ20 బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో జింబాబ్వే ఫాస్ట్ బౌలర్ బ్లెస్సింగ్ ముజరబానీ 10 స్థానాలు ఎగబాకి 26వ స్థానానికి చేరుకున్నాడు. అయితే, భారత బౌలర్లు వరుణ్ చక్రవర్తి (మూడు స్థానాలు), జస్ప్రీత్ బుమ్రా (ఐదు స్థానాలు), అర్షదీప్ సింగ్ (ఎనిమిది స్థానాలు) తమ ర్యాంకులను కోల్పోయారు.

## దులీప్ ట్రోఫీ 2026 ఈస్ట్ జోన్ జట్టు ప్రకటన

భారత ప్రతిష్టాత్మక దేశీయ క్రికెట్ టోర్నీమెంట్ అయిన దులీప్ ట్రోఫీ 2026 కోసం ఈస్ట్ జోన్ జట్టును ప్రకటించారు. యువ ఆటగాళ్లతో కూడిన ఈ జట్టుకు వికెట్ కీపర్-బ్యాటర్ ఇషాన్ కిషన్ కెప్టెన్‌గా వ్యవహరించగా.. 15 ఏళ్ల యువ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ వైస్ కెప్టెన్‌గా నియమితులయ్యారు. చిన్న వయసులోనే ఇలాంటి కీలక బాధ్యతను స్వీకరించడం.. మరో పాత్రలో తనను తాను నిరూపించుకోవడానికి వైభవ్ సూర్యవంశీకి ఓ అవకాశంగా నిలుస్తుంది. గత సంవత్సరం ప్రకటించిన తూర్పు జోన్ జట్టుకు ఇషాన్ కిషన్ కెప్టెన్‌గా ఎంపిక కాగా.. అతడికి ఇంతకు ముందు కూడా కెప్టెన్ గా చేసిన అనుభవం కూడా ఉంది. గతేడాది ఇషాన్ కిషన్ ఫైనల్‌లో హర్యానాను 69 పరుగుల భారీ తేడాతో ఓడించి.. జార్ఖండ్‌కు వారి మొదటి సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ టైటిల్‌ను అందించాడు.



# ఆసుపత్రి నిర్లక్ష్యం - వ్యక్తి మృతి

## సమగ్ర విచారణకై కుటుంబ సభ్యుల ఆందోళన

జిల్లా కేంద్రంలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రి నిర్లక్ష్యం గా వ్యవహరించి నిండు ప్రాణాన్ని బలి తీసుకున్నారని ఆరోపిస్తూ మృతుని బంధువులు ఆసుపత్రి ముందు ఆందోళన చేపట్టడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం నకిరేకల్ పట్టణానికి చెందిన పగిడి మధుసూదన శర్మ అనారోగ్యానికి గురి కావడంతో సూర్యాపేటలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకొని వచ్చారు. వైద్య పరీక్షలు అనంతరం గుండెకు స్టంట్ వేయాలని డాక్టర్లు సూచించగా శర్మ బంధువులు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా చికిత్స కోసం దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. వైద్యులు స్టంట్ వేసే కార్యక్రమం పూర్తిచేసి సాయంత్రం అతడు మరణించినట్లు తమకు చెప్పారని వారు ఆరోపించారు. అయితే తమకు తెలిసిన సమాచారం ప్రకారం తమ బంధువు మధ్యాహ్నం చనిపోగా వెంటనే తమఎకు తెలియజేయకుండా మందులు తెప్పిస్తున్నామని నమ్మబలికి సాయంత్రం వరకు కాలయాపన చేసి సాయంత్రం మరణించినట్లు తెలిపారని వారు ఆరోపించారు. అంతేకాకుండా మృతదేహాన్ని ఆదర బాధరాగా అంబులెన్స్ లో స్వగ్రామానికి తరలించారని చెప్పారు. చికిత్స విధానం వైద్య సేవలు ప్రక్రియపై పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్న కుటుంబ సభ్యులు ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. మధుసూదన శర్మ మృతి వార్త తెలుసుకొని స్థానికులు పలుప్రజా సంఘాల ప్రతినిధులు ఆసుపత్రి వద్దకు చేరుకొని బాధితులకు అండగా నిలిచారు. జరిగిన ఘటనపై ఆసుపత్రి యాజమాన్యం స్పందన తెలియాల్సి ఉంది. వైద్యారోగ్య శాఖ అధికారులు వెంటనే సమగ్ర విచారణ జరిపించి వాస్తవాలు వెలికి తీసి ఆసుపత్రి యాజమాన్యంపై చికిత్స అందించిన డాక్టర్లపై తగు చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు ప్రజలు కోరుతున్నారు.

# రేషన్ కార్డుదారులకు ఊరట.. ఈ-కేవైసీ గడువు

రేషన్ కార్డుదారులకు రాష్ట్ర ప్రభుత్వం ఊరట కలిగించే నిర్ణయం తీసుకుంది. రేషన్ కార్డుల ఈ-కేవైసీ నమోదు గడువును ఆగస్టు 31, 2026 వరకు పొడిగించింది. తొలుత ఈ వెసులుబాటును జీహెచ్ఎంసీ పరిధిలోని లబ్ధిదారులకు మాత్రమే కల్పించినప్పటికీ, ఇతర జిల్లాల నుంచి వచ్చిన విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకుని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని నిర్ణయించింది. రాష్ట్రంలో కొనసాగుతున్న 'స్మార్ట్/సర్' ప్రక్రియతో పాటు పలు జిల్లాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోకుండా ఉండే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఇంకా ఈ-కేవైసీ పూర్తి చేయని రేషన్ కార్డుదారులు ఆగస్టు 31 వరకు తమ సమీప రేషన్ దుకాణంలో ప్రక్రియను పూర్తి చేసుకోవచ్చని స్పష్టం చేశారు. మరోవైపు రేషన్ కార్డుదారులకు ప్రయోజనం




చేకూర్చేలా ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. సూపర్ ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని ఒక్కో రేషన్ కార్డుదారుకు మూడు నెలలకు సంబంధించిన బియ్యం, ఇతర రేషన్ సరుకులను ఒకేసారి పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాలకు అవసరమైన బియ్యాన్ని కేటాయించగా, రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ-కేవైసీ ప్రక్రియ పూర్తికాకపోయినా రేషన్ సరుకుల పంపిణీకి ఎలాంటి ఆటంకం ఉండదని అధికారులు స్పష్టం చేశారు. లబ్ధిదారులు నిర్ణయించిన గడువులోపు ఈ-కేవైసీ పూర్తి చేసుకోవాలని, అదే సమయంలో మూడు నెలల రేషన్ సరుకులను కూడా పొందవచ్చని వెల్లడించారు.

# తెలంగాణ సంస్కృతికి ప్రతీక బోనాలు : తలసాని శ్రీనివాస్ యాదవ్



తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బోనాల ఉత్సవాలు ప్రతీక అని మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఆగస్టు 2 వ తేదీన సికింద్రాబాద్ లోని శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల జాతర జరగనున్న నేపథ్యంలో శుక్రవారం ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అధికారులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ 200 సంవత్సరాల చరిత్ర కలిగిన మహంకాళి అమ్మవారి జాతరకు వివిధ ప్రాంతాల నుండి లక్షలాది మంది భక్తులు వస్తారని తెలిపారు. భక్తులు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా వివిధ శాఖల ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ ప్రభుత్వం బోనాల ఉత్సవాలను రాష్ట్ర పండుగగా ప్రకటించి బోనాల విశిష్టతను పెంచిందని గుర్తు చేశారు. అంతేకాకుండా బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలనే ఆలోచనతో దేవాలయాలకు కేసీఆర్ ప్రభుత్వమే మొట్టమొదట నిధులు ఇచ్చిందని వివరించారు. ఎమ్మెల్యే వెంట జోనల్ కమిషనర్ మంగ తాయారు, వాటర్ వర్క్స్ జీఎం శ్రీధర్, ఆలయ ఈవో మనోహర్ రెడ్డి, ఏఈ చంద్రశేఖర్, మాజీ కార్పొరేటర్లు అత్తిలి మల్లికార్జున్ గౌడ్, అత్తిలి అరుణ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, ఆకుల హరికృష్ణ, నాయకులు కిశోర్, సతీష్, కోటేశ్వర్ గౌడ్, కొండాపురం మహేష్ యాదవ్, గణేష్, జనార్దన్, రాజు, చంద్ర ప్రకాష్, అరుణ్ భట్, జయరాజ్, సత్యనారాయణ, డెక్కన్ మానవ సేవా సమితి, ఆర్య సమాజ్, పలు స్వచ్ఛంద సంస్థల వాలంటీర్లు తదితరులు ఉన్నారు.

# వికసిత్ భారత్‌కు నవకల్పనలే బలం: రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

దేశవ్యాప్తంగా సామాజిక సమస్యలకు స్థానిక స్థాయిలో వినూత్న పరిష్కారాలను రూపొందిస్తున్న గ్రాస్‌రూట్ ఇన్నోవేటర్లతో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శుక్రవారం రాష్ట్రపతి భవన్ కల్చరల్ సెంటర్‌లో సమావేశమయ్యారు. అటల్ ఇన్నోవేషన్ మిషన్‌కు చెందిన ఈ ఇన్నోవేటర్లు ఏర్పాటు చేసిన ప్రదర్శనను ఆమె సందర్శించి, వారి ఆవిష్కరణలను పరిశీలించి వారితో ముచ్చటించారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ, భారతదేశం తన విస్తృత సామర్థ్యం, సృజనాత్మకతను ఉపయోగించుకుని గ్రాస్‌రూట్ ఇన్నోవేషన్ రంగంలో ప్రపంచానికి మార్గదర్శక దేశంగా ఎదిగే అవకాశాలు అపారంగా ఉన్నాయని పేర్కొన్నారు. స్థానిక అనుభవం, శాస్త్రీయ ఆలోచన, వ్యక్తిగత సృజనాత్మకతతో పాటు సామాజిక బాధ్యత కలిసినప్పుడు సమాజ అవసరాలకు అనుగుణమైన వినూత్న పరిష్కారాలు రూపొందుతాయని ఆమె అన్నారు. దేశవ్యాప్తంగా ఇన్నోవేటర్లు స్థానిక సమస్యలకు పరిష్కారాలు రూపొందిస్తూ జాతీయ స్థాయిలో కూడా ఉపయోగపడే ఆవిష్కరణలు చేస్తున్నారని రాష్ట్రపతి ప్రశంసించారు. వ్యర్థాలను సంపదగా మార్చడం, ఇంధన పొదుపు, మహిళలు మరియు దివ్యాంగుల సౌలభ్యం పెంపు, పర్యావరణ పరిరక్షణ, వ్యవసాయం, కళల సంరక్షణ వంటి రంగాల్లో ఈ ఆవిష్కరణలు విశేషంగా ఉపయోగపడుతున్నాయని తెలిపారు. ఆలోచనలు మాత్రమే సమాజంలో మార్పు తీసుకురావని, వాటిని



ఆచరణలోకి తీసుకు వచ్చేందుకు ప్రతిభను ప్రోత్సహించే వాతావరణం, సరైన వేదికలు, సాంకేతిక సహాయం మరియు అవసరమైన వనరులు అందుబాటులో ఉండాలని రాష్ట్రపతి పేర్కొన్నారు. ఈ దిశగా అటల్ కమ్యూనిటీ ఇన్నోవేషన్ సెంటర్లు గ్రాస్‌రూట్ ఇన్నోవేటర్లకు మార్గనిర్దేశం చేయడంతో పాటు సాంకేతిక సహకారం అందించి, వారి ఆలోచనలను స్థిరమైన వ్యాపారాలుగా తీర్చిదిద్దేందుకు సహకరిస్తున్నాయని ఆమె అన్నారు. 'వికసిత్ భారత్' లక్ష్యం ప్రతి పౌరుడు సమస్యలకు వినూత్న పరిష్కారాలు కనుగొనే ఆవిష్కరణ దృక్పథంతో పనిచేసినప్పుడే సాకారం అవుతుందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. దేశంలోని వివిధ సంస్థలు, పౌరులు ఒకే లక్ష్యంతో కలిసి పనిచేయడం వల్ల నవకల్పన సంస్కృతి మరింత బలపడుతోందని, దీని ఫలితాలు సమాజంలోని అన్ని వర్గాలకు చేరుతాయని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు. పరిమిత వనరులు, అనిశ్చిత పరిస్థితులు, అనేక సవాళ్ల మధ్య కూడా తమ ఆవిష్కరణలను కొనసాగించిన ఇన్నోవేటర్లను రాష్ట్రపతి అభినందించారు. ప్రజల జీవితాల్లో సానుకూల మార్పు తీసుకురావాలనే సంకల్పంతో వారు చేస్తున్న కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు. తమ ఆవిష్కరణలను నిరంతరం మెరుగు పరుచు కోవడంతో పాటు పరిశోధనా సంస్థలు, పరిశ్రమలు, ఇతర ఇన్నోవేటర్లతో భాగస్వామ్యాన్ని పెంచుకుని, దేశవ్యాప్తంగా మరింత విస్తృత స్థాయికి తీసుకెళ్లాలని ఆమె సూచించారు.

# లాల్ దర్వాజా బోనాలకు శ్రీకారం

భాగ్యనగరంలో ఆషాఢ బోనాల సంబరాలు ప్రారంభ మయ్యాయి. చారిత్రక లాల్దర్వాజా శ్రీ సింహవాహిని మహంకాళి ఆలయంలో ఇవాళ శిఖర పూజ, ధ్వజారోహణ కార్యక్రమాలు భక్తిశ్రద్ధల నడుమ ఘనంగా నిర్వహించారు. ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేందుకు 2 వేల మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ తెలిపారు. ఆలయంలో జరిగిన కార్యక్రమాల్లో సీపీ పాల్గొని అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ.. 120 ఏళ్లకు పైగా చరిత్ర కలిగిన లాల్ దర్వాజా బోనాలు హైదరాబాద్ సంస్కృతికి ప్రతీకగా నిలిచాయని పేర్కొన్నారు. జీహెచ్ఎంసీ, విద్యుత్, నీటి సరఫరా శాఖలతో సమన్వయం చేసుకుంటూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్త కుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈవ్తో జింగ్, జేబుదొంగతనాలను అరికట్టేందుకు క్రైమ్ విభాగం, షీ టీమ్స్ 24 గంటల నిఘా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

# రవీందర్ సింగ్ ఆరోపణలు నిరాధారం:బీజేపీ నేత సునీల్‌రావు

యూడీఎఫ్ నిధులు, ఎక్సైస్ టెండర్ల విషయంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌పై బీఆర్ఎస్ నేత రవీందర్ సింగ్ చేసిన ఆరోపణలు పూర్తిగా నిరాధారమని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, నగర డిప్యూటీ మేయర్ (మాజీ మేయర్) యాదగిరి సునీల్‌రావు మండిపడ్డారు. శుక్రవారం కరీంనగర్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఆరోపణలు చేసే ముందు రవీందర్ సింగ్ ఆత్మవిమర్శ చేసుకోవాలని సూచించారు. యూడీఎఫ్ పథకంలో రూ. 180 కోట్లకు పరిపాలనా అనుమతి లభించినప్పటికీ, ఈసీవీ విలువ రూ. 137 కోట్లేనని తెలిపారు. అభివృద్ధి పనులు రూ. 137 కోట్లతో జరిగితే అందులో రూ. 30 నుంచి రూ. 40 కోట్ల అవినీతి జరిగిందని చెప్పడం అవాస్తవమని అన్నారు. టెండర్ల ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వమే నిర్వహించి ఆమోదం తెలుపుతుందని, అలాంటప్పుడు అవినీతి జరిగిందనే ఆరోపణలకు ఆధారాలేమిటని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో వేల కోట్ల రూపాయల విలువైన ప్రాజెక్టులను అదే నిర్మాణ సంస్థకు అప్పగించిన విషయాన్ని గుర్తు చేశారు. మిడ్ మానేరు, గౌరవెల్లి, మల్లన్నసాగర్, తోటపల్లి వంటి ప్రాజెక్టులతో పాటు మరెన్నో పనులను అప్పటి ప్రభుత్వం అదే సంస్థకు అప్పగించిందని పేర్కొన్నారు. ఇప్పుడు అదే సంస్థపై విమర్శలు చేయడం ద్వారా రవీందర్ సింగ్ తమ సొంత పార్టీనే ఇబ్బందుల్లోకి నెడుతున్నారని వ్యాఖ్యానించారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన ఎక్సైస్ టెండర్లపై ముందుగా సమాధానం చెప్పాలని సునీల్‌రావు డిమాండ్ చేశారు. ఎక్సైస్ టెండర్లు అనేవి ప్రభుత్వ సాంకేతిక నిర్ణయాల్లో భాగమని, వాటిని అవినీతిగా చిత్రీకరించడం సరికాదన్నారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్స్, స్మార్ట్ సిటీ తదితర ప్రాజెక్టుల్లో కూడా ఎక్సైస్ టెండర్లు జరిగాయని గుర్తు చేశారు. కరీంనగర్ అభివృద్ధికి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కృషి చేశారని, యూసీఎఫ్ పథకం కింద రూ. 840 కోట్ల నిధులు మంజూరు చేయించడంలో ఆయన కీలక పాత్ర పోషించారని తెలిపారు. టెండర్లు, కాంట్రాక్టుల వ్యవహారాల్లో బండి సంజయ్‌కు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. బండి సంజయ్‌పై ఆధారాలు లేని ఆరోపణలు చేస్తే సహించబోమని హెచ్చరించిన సునీల్‌రావు, రవీందర్ సింగ్ వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అవసరమైతే ఎలాంటి విచారణకైనా బీజేపీ సిద్ధంగా ఉందని, కానీ అసత్య ప్రచారంతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో బీజేపీ కార్పొరేటర్లు వొంటెల సత్యనారాయణ రెడ్డి, వంగల పవన్, బండారి వేణు, కొలిపాక శ్రీనివాస్, పొన్నం మొండయ్యతో పాటు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.


# బహిరంగ మద్యం సేవనానికి చెక్.. డీజేలు, డ్రోన్లపై రామగుండం పోలీసుల కఠిన ఆంక్షలు

ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌లలో అమల్లో ఉన్న పలు నిషేధాజ్ఞలను మరో నెల రోజుల పాటు కొనసాగిస్తున్నట్లు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ప్రకటించారు. ఈ ఉత్తర్వులు ఆగస్టు 1, 2026 ఉదయం 6 గంటల నుంచి సెప్టెంబర్ 1, 2026 ఉదయం 6 గంటల వరకు అమల్లో ఉంటాయని తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారనే ఫిర్యాదులు అందుతున్న నేపథ్యంలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవనంపై నిషేధాన్ని కొనసాగిస్తున్నట్లు కమిషనర్ తెలిపారు. మద్యం మత్తులో వీధులు, రహదారులపై అసభ్యంగా ప్రవర్తించడం వల్ల మహిళలు, సాధారణ ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని పేర్కొన్నారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. నిషేధాజ్ఞలను ఉల్లంఘించిన వారిపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్ 223తో పాటు హైదరాబాద్ సిటీ పోలీస్ చట్టం, 1348 ఫసలీ నిబంధనల ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అధిక శబ్దంతో కూడిన డీజే సౌండ్ సిస్టమ్‌ల వినియోగంపై కూడా నిషేధాజ్ఞలను పొడిగించినట్లు కమిషనర్ తెలిపారు. చిన్న పిల్లలు, వృద్ధులు, రోగులు, విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా, శబ్ద కాలుష్యాన్ని నియంత్రించేందుకు ఈ చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ అవసరమైతే సంబంధిత డివిజన్ ఏసీపీ నుంచి ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన శబ్ద నియంత్రణ మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని తెలిపారు. అనుమతి లేకుండా డ్రోన్ల వినియోగాన్ని కూడా అనుమతించబోమని కమిషనరేట్ స్పష్టం చేసింది. భద్రతా పరమైన కారణాల దృష్ట్యా డ్రోన్‌లను వినియోగించాలనుకునే వారు సంబంధిత అధికారుల అనుమతి పొందాల్సి ఉంటుందని అధికారులు పేర్కొన్నారు. అదేవిధంగా రామగుండం కమిషనరేట్ చట్టం--2016, హైదరాబాద్ సిటీ పోలీస్ చట్టం, పోలీస్ చట్టం--1861 నిబంధనల మేరకు కూడా నిషేధాజ్ఞలు అమల్లో ఉంటాయని కమిషనర్ తెలిపారు.



# ప్రతిభకు కులం అడ్డుకాకూడదు -- సమాన అవకాశాలపై జాతీయ చర్చ అవసరం

భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో రూపొందించబడింది. అదే సమయంలో చారిత్రకంగా వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం రిజర్వేషన్ విధానాన్ని ప్రవేశపెట్టింది. ఈ విధానం సామాజిక న్యాయ సాధనలో కీలక పాత్ర పోషించినప్పటికీ, నేటి పరిస్థితుల్లో కొన్ని కొత్త ప్రశ్నలు కూడా ముందుకు వస్తున్నాయి.ఆర్థికంగా వెనుకబడిన సాధారణ వర్గం యువతలో కొందరు, తమకు విద్యా మరియు ఉపాధి అవకాశాలు తగిన స్థాయిలో అందడం లేదనే భావన వ్యక్తం చేస్తున్నారు. ప్రతిభ ఉన్నప్పటికీ, తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న తమ పరిస్థితిని విధాన నిర్ణేతలు, రాజకీయ పార్టీలు పెద్దగా పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రతిభ దేశానికి విలువైన సంపద. అది ఏ కులం, మతం, ప్రాంతం లేదా వర్గానికీ పరిమితం కాదు. ఆర్థికంగా వెనుకబడిన ప్రతి విద్యార్థికి, అతను ఏ సామాజిక వర్గానికి చెందినవాడైనా సరే, నాణ్యమైన విద్య మరియు పోటీ చేసే అవకాశాలు అందేలా విధానాలు ఉండాలనే అభిప్రాయం బలపడుతోంది.రిజర్వేషన్ విధానం దేశ సామాజిక చరిత్రలో ఒక ముఖ్యమైన సంస్కరణ. అయితే అది ఎలా అమలవుతోంది? ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా ఏమైనా మార్పులు అవసరమా? ఆర్థిక ప్రమాణాలు, విద్యా అవకాశాలు, సామాజిక వెనుకబాటుతనం వంటి అంశాల ఆధారంగా సమగ్ర సమీక్ష జరగాలా? వంటి ప్రశ్నలపై విస్తృత ప్రజా చర్చ జరగడం ప్రజాస్వామ్యానికి ఆరోగ్యకరమైన పరిణామం.ప్రజాస్వామ్యంలో ప్రతి వర్గం గొంతు వినిపించే అవకాశం ఉండాలి. ఏ వర్గం యువతలోనైనా నిరాశ, అభద్రత పెరగకుండా సమాన అవకాశాలు కల్పించడం ప్రభుత్వాల బాధ్యత. సామాజిక న్యాయంతో పాటు ప్రతిభకు కూడా సముచిత ప్రాధాన్యం ఇచ్చే విధానాలే దేశ భవిష్యత్తును మరింత బలపరుస్తాయి.వికసిత్ భారత్ -- 2047 లక్ష్యాన్ని చేరుకోవాలంటే సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, ప్రతిభ ప్రోత్సాహం అనే మూడు స్తంభాలు సమన్వయంతో ముందుకు సాగాలి. విభజనలకు బదులుగా సమగ్ర అభివృద్ధిని ప్రోత్సహించే విధానాలే భారతదేశాన్ని మరింత శక్తివంతమైన దేశంగా తీర్చిదిద్దగలవు.



-- గోసాల శ్రీనివాస్
అడ్వకేట్
చైర్మన్, 'స్పందన' ఆలోచనాపరుల జాతీయ వేదిక.

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవనంపై నిషేధం కొనసాగింపు

## అనుమతి లేని డ్రోన్లు, డీజే సౌండ్ సిస్టమ్‌లపై కఠిన చర్యలు

**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూలై 31:**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల, పెద్దపల్లి జోన్‌లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను కొనసాగిస్తున్నట్లు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. ప్రజల భద్రత, ముఖ్యంగా మహిళల భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు.బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారనే ఫిర్యాదుల నేపథ్యంలో ఈ నిషేధాజ్ఞలు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. మద్యం మత్తులో రహదారులు, వీధుల్లో అసభ్యంగా ప్రవర్తించడం వల్ల ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని, అందుకే ఈ ఆంక్షలు విధించినట్లు వెల్లడించారు. ఈ నిషేధాజ్ఞలు ఆగస్టు 1 నుంచి సెప్టెంబర్ 1, 2026 వరకు అమల్లో ఉంటాయని, అవసరమైతే కాలపరిమితిని పొడిగించే అవకాశం ఉందని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై భారతీయ న్యాయ సంహిత



(బీఎన్ఎస్) సెక్షన్ 223, హైదరాబాద్ సిటీ పోలీస్ చట్టం--1348 ఫసలీ ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అలాగే కమిషనరేట్ పరిధిలో అనుమతి లేకుండా డీజే సౌండ్ సిస్టమ్‌లు వినియోగించడం, డ్రోన్లు ఎగురవేయడంపై కూడా నిషేధాజ్ఞలను పొడిగించినట్లు తెలిపారు. శబ్ద కాలుష్యాన్ని నివారించడం, చిన్నపిల్లలు, వృద్ధులు, రోగులు, విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమాల్లో మైక్ సెట్ వినియోగించాలంటే సంబంధిత డివిజన్ ఏసీపీ నుంచి ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఆగస్టు 1 ఉదయం 6 గంటల నుంచి సెప్టెంబర్ 1 ఉదయం 6 గంటల వరకు సిటీ పోలీస్ చట్టంలోని నిబంధనలు అమల్లో ఉంటాయని తెలిపారు. ఈ కాలంలో ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించాలంటే ముందస్తు పోలీస్ అనుమతి తప్పనిసరి అని స్పష్టం చేశారు. అలాగే బంద్‌ల పేరుతో సంస్థలు, కార్యాలయాలను బలవంతంగా మూసివేయించడం, ఇతరులను బెదిరించడం లేదా ఒత్తిడి చేయడం వంటి చర్యలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖకు ప్రజలు సహకరించాలని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా విజ్ఞప్తి చేశారు.

# పీఎం కిసాన్ పథకంపై కేంద్రం బిగ్ అప్డేట్.. అప్పటివరకు కొనసాగింపు..

పీఎం కిసాన్ పథకం గురించి అందరికీ తెలిసిందే. ఈ పథకం ద్వారా ప్రతీ ఏడాది రైతులకు రూ.6 వేల చొప్పున ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తోంది. వీటిని నేరుగా రైతుల బ్యాంక్ ఖాతాల్లో జమ చేస్తారు. ఈ పథకం అమలుపై కేంద్రం బిగ్ అప్డేట్ ఇచ్చింది.దేశంలోని రైతులకు భారీ గుడ్ న్యూస్. పీఎం కిసాన్ పథకంపై కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన శుక్రవారం కేంద్ర మంత్రివర్గం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రైతుల కోసం అమలు చేస్తున్న పీఎం కిసాన్ పథకంపై కీలక నిర్ణయం తీసుకున్నారు. రైతులకు ప్రస్తుతం అమలు చేస్తున్న ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకాన్ని పొడిగించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. 2026-27 నుండి 2030-31 వరకు ఈ పథకం కొనసాగించాలని నిర్ణయించింది. ఈ పథకం కోసం మొత్తం రూ.3.15 లక్షల కోట్లు కేటాయించేందుకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో పీఎం కిసాన్ పథకం 2031 వరకు యథావిధిగా కొనసాగనుంది.2019లో ప్రారంభమైన పథకం పీఎం కిసాన్ పథకాన్ని మోదీ ప్రభుత్వం ఫిబ్రవరి 2019లో ప్రారంభించింది. ఈ పథకం కింద అర్హులైన రైతులకు సంవత్సరానికి రూ.6 వేల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తోంది. మూడు విడతలుగా వీటిని నేరుగా లబ్దిదారుల బ్యాంకు ఖాతాలకు బదిలీ చేస్తున్నారు. ఆధార్ ధృవీకరణ, డిజిటల్ ధృవీకరణ, పటిష్టమైన డీబీటీ వ్యవస్థ ద్వారా ఈ పథకంలో ఎలాంటి లోటుపాట్లు జరగకుండా అమలు చేస్తున్నారు. రైతులు వ్యవసాయ పెట్టుబడులను పెంచుకోవడానికి, వారి జీవనోపాధిని బలోపేతం చేసుకోవడానికి ఈ ఆర్థిక సాయం ఉపయోగపడుతుంది. ఇప్పటివరకు ఈ పథకం కింద 23 విడతల ద్వారా రూ.4.47 లక్షల కోట్లకు పైగా నిధులను రైతులకు కేంద్ర అందించింది. ఇటీవల 23వ విడత కింద రూ.18,984 కోట్లకు పైగా విడుదల చేయగా. దీని ద్వారా 9.49 కోట్లకు పైగా రైతులు లబ్ధి పొందారు.

**మహిళా రైతులే ఎక్కువమంది..**

పీఎం కిసాన్ పథకం కింద మహిళా రైతులకు రూ.1.06 లక్షల కోట్లకు పైగా అందాయి. పీఎం కిసాన్ కింద లబ్ధి పొందుతున్నవారిలో దాదాపు ప్రతి నలుగురిలో ఒకరు మహిళా రైతు ఉన్నారు. పీఎం కిసాన్ కింద అందించిన సాయాన్ని రైతులు విత్తనాలు, ఎరువులు, నీటిపారుదల, వ్యవసాయ యంత్రాలు, ఇతర వ్యవసాయ అవసరాలకు వినియోగించుకోవచ్చు. 92 శాతం కంటే ఎక్కువ మంది లబ్ధిదారులు ప్రభుత్వం అందించే సొమ్మును వ్యవసాయ కార్యకలాపాలు, వ్యవసాయ పెట్టుబడి కోసం వినియోగించుకున్నట్లు తెలింది. సుమారు 85% మంది లబ్ధిదారులు తమ వ్యవసాయ ఆదాయం మెరుగుపడిందని, అనధికారిక రుణాలపై ఆధారపడటం తగ్గిందని ప్రభుత్వం చెబుతోంది. దేశంలో అమలవుతున్న సంక్షేమ పథకాల్లో అతిపెద్ద పథకంగా ఇది నిలిచింది.

# ఆగస్టు 2న రాష్ట్రవ్యాప్తంగా మాదకద్రవ్య రహిత యువత సంకల్ప్ అభియాన్

మాదకద్రవ్య రహిత భారతదేశ నిర్మాణాన్ని లక్ష్యంగా పెట్టుకుని భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని మై భారత్ తెలంగాణ ఆగస్టు 2న రాష్ట్రవ్యాప్తంగా మాదకద్రవ్య రహిత యువత కోసం వికసిత్ భారత్ -- సంకల్ప్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించ నుంది. ఇందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని మై భారత్ తెలంగాణ వెల్లడించింది.ఈ రాష్ట్రస్థాయి కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్‌లోని శ్రీనిధి విజ్ఞాన, సాంకేతిక విద్యా సంస్థ, రంగారెడ్డి జిల్లాలోని సీఎంఆర్ సాంకేతిక విద్యా ప్రాంగణం, సిద్ధిపేటలోని కావేరి విశ్వవిద్యాలయం, వరంగల్‌లోని వాగ్దేవి ఇంజినీరింగ్ కళాశాలలో ప్రధాన కార్యక్రమాలు నిర్వహించ నున్నారు.అదనంగా మరో ఐదు జిల్లాల్లో జిల్లా స్థాయి కార్యక్రమాలు చేపట్టి యువత, విద్యాసంస్థలు, ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సేవకులు, సామాజిక సంస్థలతో కలిసి మాదకద్రవ్య రహిత యువత ప్రతిజ్ఞ చేయించనున్నారు.కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ చేపట్టిన దేశవ్యాప్త ఉద్యమంలో భాగంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశవ్యాప్తంగా యువతతో దృశ్య మాధ్యమం ద్వారా ప్రత్యక్షంగా సంభాషించనున్నారు. దేశంలోని పది వేలకుపైగా కేంద్రాల్లో కోటి మందికి పైగా యువతతో మాదకద్రవ్యాలకు దూరంగా ఉండే ప్రతిజ్ఞ చేయించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.తెలంగాణలో నిర్వహించే కార్యక్రమాల్లో సామూహిక ప్రతిజ్ఞ, అవగాహన ర్యాలీలు, యువజన సమావేశాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సామాజిక చైతన్య కార్యక్రమాలు నిర్వహించి మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై యువతలో అవగాహన కల్పించడంతో పాటు వారిని మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములను చేయడమే ప్రధాన లక్ష్యంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు జిల్లా పరిపాలన, విశ్వవిద్యాలయాలు, కళాశాలలు, పాఠశాలలు, జాతీయ సేవా పథకం, జాతీయ కేడెట్ దళం, యువజన సంఘాలు, ప్రభుత్వ శాఖలు, ఆధ్యాత్మిక సంస్థలు, స్వచ్ఛంద సంస్థలతో మై భారత్ తెలంగాణ విస్తృత స్థాయిలో సమన్వయం చేపట్టింది.ఈ సందర్భంగా మై భారత్ తెలంగాణ రాష్ట్ర సంచాలకుడు చి. అన్వేష్ మాట్లాడుతూ, మాదకద్రవ్య రహిత యువత కోసం వికసిత్ భారత్ కేవలం అవగాహన కార్యక్రమం మాత్రమే కాదని, మాదకద్రవ్య రహిత భారతదేశ నిర్మాణంలో యువతను భాగస్వామ్యం చేసే జాతీయ ఉద్యమమని అన్నారు. ఆగస్టు 2న నిర్వహించే ఈ కార్యక్రమంలో తెలంగాణలోని ప్రతి యువకుడు, ప్రతి విద్యాసంస్థ, ప్రభుత్వ శాఖ, సామాజిక సంస్థ చురుకుగా పాల్గొని మాదకద్రవ్యాలకు దూరంగా ఉండే ప్రతిజ్ఞ చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సమిష్టి కృషి, యువశక్తి భాగస్వామ్యంతో వికసిత్ భారత్--2047 లక్ష్య సాధనకు అందరూ కలిసి ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు.

# జెనీని రేవంత్ రెడ్డి అవమానించారు: కిషన్ రెడ్డి

ఇటీవల ఉపాధ్యాయులతో జరిగిన సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఖండించారు. విద్యార్థులను క్రిమినల్ వేస్ట్ అనడం బాధాకరం అని వ్యాఖ్యానించారు. ఇంజనీరింగ్ విద్యార్థులను అవమానించడం సరికాదన్నారు. జెన్ జీని రేవంత్ రెడ్డి అవమానించారని అన్నారు. ఫీజు రియంబర్స్ మెంట్ అడిగారని అక్కసుతో రేవంత్ ఈ వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు. విద్యార్థులను క్రిమినల్స్ తో పోల్చడం సిగ్గుచేటు అని మండిపడ్డారు. ఇంజినీర్లు దేశ నిర్మాణంలో కీలకం అని వ్యాఖ్యానించారు. విద్యా సంస్కరణలపై దృష్టి పెట్టాలని సూచించారు. జెన్ జీ ఆకాంక్షలకు వ్యతిరేకంగా వెళ్లవద్దని హితవుపలికారు. ఇదిలా ఉంటే సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలు రాష్ట్రంలో పెద్ద దుమారం రేపుతున్నాయి. ఇంజనీరింగ్ విద్యార్థులకు సరైన స్కిల్స్ ఉండటంలేదని, కనీసం అప్లికేషన్ కూడా నింపలేని పరిస్థితిలో ఉన్నారని రేవంత్ రెడ్డి అన్నారు. టీచర్లు సరిగ్గా భోదించాలని ఆయన సూచించారు. ఈ వ్యాఖ్యలు హాట్ టాపిక్ మారడంతో ప్రతిపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.

# తెలంగాణలో వైన్ టూరిజానికి అవకాశాలు పరిశీలిస్తున్నాం: మంత్రి జూపల్లి కృష్ణారావు

తెలంగాణలో వైన్ టూరిజం అభివృద్ధికి విస్తృత అవకాశాలు ఉన్నాయని, వాటిని కార్యరూపంలోకి తీసుకురావడానికి అంతర్జాతీయ నమూనాలను అధ్యయనం చేస్తున్నామని రాష్ట్ర అబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. అమెరికా పర్యటనలో భాగంగా వర్జీనియా రాష్ట్రంలోని లీస్‌బర్గ్‌లో ఉన్న స్టోన్ టవర్ వైనరీని, అష్‌బర్న్‌లోని మరో వైనరీని ఆయన సందర్శించి అక్కడి నిర్వహణ, వైన్ తయారీ విధానాలను పరిశీలించారు.వైనరీ ప్రతినిధులతో సమావేశమైన మంత్రి ద్రాక్ష సాగుకు అనువైన రకాలు, వైన్ తయారీ ప్రక్రియ, ప్రాసెసింగ్, ఫెర్మెంటేషన్, నిల్వ, బాట్లింగ్, నాణ్యతా ప్రమాణాలు, మార్కెటింగ్ వంటి అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. ద్రాక్ష తోటలు, వైనరీలను పర్యాటకంతో అనుసంధానిస్తూ సందర్శకులకు గైడెడ్ టూర్లు, ఆతిథ్య సేవలు, ప్రత్యేక అనుభూతులను అందిస్తున్న విధానాన్ని పరిశీలించారు. హైదరాబాద్‌కు సమీపంలోని రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో ద్రాక్ష తోటలు, వైనరీల ఆధారిత పర్యాటక అభివృద్ధికి మంచి అవకాశాలు ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. ఆయా ప్రాంతాల వాతావరణ



పరిస్థితులు, ద్రాక్ష సాగుకు అనుకూలత, స్థలాల ఎంపిక, పెట్టుబడి అవకాశాలను సమగ్రంగా అధ్యయనం చేసి తదుపరి కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు.వైన్ టూరిజం అభివృద్ధి ద్వారా పర్యాటకులకు కొత్త అనుభూతిని అందించడంతో పాటు ద్రాక్ష రైతులకు ప్రోత్సాహం, ప్రైవేటు పెట్టుబడుల ఆకర్షణ, స్థానికంగా ఉపాధి అవకాశాల కల్పనకు దోహదపడుతుందని మంత్రి వివరించారు.తెలంగాణ పర్యాటక విధానం 2025--30లో భాగంగా వినూత్న పర్యాటక ఉత్పత్తుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ఇటీవల నిర్వహించిన తెలంగాణ టూరిజం కాన్క్లేవ్‌లో రూ.15 వేల కోట్లకు పైగా పెట్టుబడులతో పలు పర్యాటక ప్రాజెక్టులకు ప్రతిపాదనలు వచ్చినట్లు తెలిపారు. వాటిలో రాష్ట్రంలోనే తొలిసారిగా వైనరీ వాక్‌త్రూ అనుభూతితో కూడిన వైన్‌యార్డ్ రిసార్ట్ ప్రతిపాదన కూడా ఉందని చెప్పారు. ఈ ప్రాజెక్టులో ద్రాక్ష సాగు నుంచి వైన్ తయారీ, బాట్లింగ్ వరకు మొత్తం ప్రక్రియను సందర్శకులు ప్రత్యక్షంగా వీక్షించే అవకాశం ఉండటంతో పాటు సంప్రదాయ పద్ధతిలో ద్రాక్షను తొక్కే "గ్రేప్ స్టాంపింగ్" అనుభూతిని కూడా కల్పించనున్నట్లు వెల్లడించారు.అంతర్జాతీయంగా విజయవంతమైన నమూనాలు, ఉత్తమ విధానాలను అధ్యయనం చేసి, నిబంధనలకు అనుగుణంగా ద్రాక్ష తోటలు, వైనరీలు, ఆతిథ్య రంగం, స్థానిక వంటకాలను అనుసంధానిస్తూ తెలంగాణకు అనువైన వైన్ టూరిజం నమూనాను అభివృద్ధి చేసే అవకాశాలను పరిశీలిస్తున్నామని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు.మంత్రి వెంట ప్రభుత్వ విప్ యెన్నెం శ్రీనివాస్ రెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పాల్గొన్నారు.

# సాగర్ రింగ్ రోడ్-బి.ఎన్.రెడ్డి ఫ్లైఓవర్ కు త్వరలో గ్రీన్ సిగ్నల్..?

ఎల్బీనగర్ నియోజకవర్గంలో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారంగా సాగర్ రింగ్ రోడ్ చౌరస్తా నుంచి హస్తినాపురం మీదుగా బిఎన్ రెడ్డి వరకు ఫ్లైఓవర్ నిర్మాణానికి ప్రభుత్వం త్వరలోనే నిధులు మంజూరు చేసే అవకాశం ఉందని హస్తినాపురం మాజీ కార్పొరేటర్ సుజాత నాయక్ తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ.. టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ సహకారంతో ఈ ఫ్లైఓవర్ నిర్మాణ ప్రతిపాదనను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు వెల్లడించారు. సాగర్ రింగ్ రోడ్-బి.ఎన్.రెడ్డి మార్గంలో ప్రతిరోజూ వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుండటంతో తరచూ ట్రాఫిక్ జామ్లు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగులు గంటల తరబడి ట్రాఫిక్లో చిక్కుకుని ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

# ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ వేగవంతం చేయాలి: ఈసీఐ కార్యదర్శి నవీన్ కుమార్

మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) కార్యదర్శి నవీన్ కుమార్ జిల్లా అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎన్నికల నమోదు అధికారులు, సహాయ ఎన్నికల నమోదు అధికారులతో ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్), ఫారమ్‌ల డిజిటైజేషన్, మ్యాపింగ్ ప్రక్రియ పురోగతిపై ఆయన సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా బృందం సమర్థవంతంగా పనిచేస్తున్నప్పటికీ, కొన్ని ప్రాంతాల్లో పురోగతి ఇతర జిల్లాలతో పోలిస్తే వెనుకబడి ఉందని పేర్కొన్నారు. మిగిలిన రెండు రోజుల గడువును సద్వినియోగం చేసుకుని బూత్ స్థాయి అధికారులతో సమన్వయం చేసుకుంటూ నిర్దేశిత లక్ష్యాలను గడువుకు ముందే పూర్తి చేయాలని సూచించారు.జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఫారమ్‌లు, ఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన ఆదేశించారు. ఎన్నికల నమోదు అధికారులు తమ పరిధిలోని బూత్ స్థాయి అధికారులు, పర్యవేక్షకులతో సమావేశమై ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని చెప్పారు. మ్యాపింగ్ పూర్తికాని ఓటర్ల వివరాలను కూడా పరిశీలించి, అవసరమైన వారితో సంప్రదించి తుది నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు.జిల్లాలో ఏర్పాటు చేసిన సహాయ కేంద్రాల పనితీరును కూడా సమీక్షించిన నవీన్ కుమార్, ఓటర్ల నుంచి వచ్చే ఫిర్యాదులను సమర్థంగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. జారీ చేయాల్సిన నోటీసులను ప్రతి ఓటరికి అందించి, వారి స్పందనలను నమోదు చేసి ఎన్నికల నమోదు అధికారులు పరిశీలించాలని ఆదేశించారు.పోలింగ్ కేంద్రాలు ప్రభుత్వ భవనాల్లోనే కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని, ప్రస్తుతం ప్రైవేటు భవనాల్లో ఉన్న కేంద్రాలను ప్రభుత్వ భవనాలు లేదా కమ్యూనిటీ హాళ్లకు మార్చాలని సూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో సుమారు 1,200 మంది ఓటర్ల ప్రమాణాన్ని అనుసరించి హేతుబద్ధీకరణ చేపట్టాలని స్పష్టం చేశారు. పోలింగ్ కేంద్రాల్లో మార్పులు లేదా ఇతర సవరణలకు ముందు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులకు సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. జిల్లా ఎన్నికల అధికారి మను చౌదరి మాట్లాడుతూ మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలతో కూడిన పట్టణ జిల్లా అని తెలిపారు. 2011 జనాభా లెక్కల ప్రకారం జిల్లాలో 24.60 లక్షల జనాభా ఉండగా, 2025 నాటికి అది 48 లక్షలకు చేరుకుందని వివరించారు.

PRGI NO: TGTEL/25/A5514
అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక





# కవిన్ ఇంట్లో డబుల్ సెలబ్రేషన్.. కవల పిల్లలకు తండ్రైన కోలీవుడ్ హీరో!

కోలీవుడ్ యువ హీరో కవిన్ జీవితంలో మరపురాని ఆనంద క్షణాలు చోటు చేసుకున్నాయి. తన నటనతో తమిళ ప్రేక్షకుల్లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న కవిన్ ఇప్పుడు వ్యక్తిగత జీవితంలో కొత్త బాధ్యతను స్వీకరించారు. ఆయన భార్య మోనికా కవల పిల్లలకు జన్మనివ్వగా, ఈ శుభవార్తను స్వయంగా కవిన్ సోషల్ మీడియా వేదికగా అభిమానులతో పంచుకున్నారు. ఈ వార్త తెలిసిన వెంటనే సినీ ప్రముఖులు, అభిమానులు సోషల్ మీడియాలో శుభాకాంక్షల వర్షం కురిపిస్తున్నారు.

2023 ఆగస్టులో తన చిరకాల స్నేహితురాలు మోనికాను వివాహం చేసుకున్న కవిన్.. అప్పటి నుంచి వ్యక్తిగత జీవితాన్ని ఎంతో గోప్యంగా ఉంచుతూ వచ్చారు. తాజాగా తమ కుటుంబంలో కొత్త సభ్యులు చేరిన విషయాన్ని తెలియజేస్తూ ఎక్స్ (ట్విట్టర్)లో ఎమోషనల్ పోస్ట్ చేశారు.మా జీవితాలను రెట్టింపు ఆనందంతో నింపినందుకు దేవుడికి కృతజ్ఞతలు. మాకు ఒక బాబు, ఒక పాప జన్మించారు అంటూ ఆయన చేసిన పోస్ట్ ప్రస్తుతం వైరల్‌గా మారింది.ఈ శుభవార్త తెలిసిన వెంటనే అభిమానులు, సినీ ప్రముఖులు సోషల్ మీడియాలో కవిన్ దంపతులకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. "డబుల్ బ్లెస్సింగ్స్", "క్యూట్ ఫ్యామిలీ", "కంగ్రాట్స్ కవిన్" అంటూ వేలాది కామెంట్లు చేస్తున్నారు. అభిమానులు ఈ జంటకు ఆరోగ్యంగా, ఆనందంగా పిల్లలు పెరగాలని ఆకాంక్షిస్తున్నారు. ఇది మరింత ప్రత్యేకం కావడానికి మరో కారణం కూడా ఉంది. కవిన్ కెరీర్‌లో బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచిన 'డాడా' సినిమాలో ఆయన ఓ చిన్నారి తండ్రి పాత్రలో నటించారు. ఆ సినిమాలో తండ్రి పాత్రలో భావోద్వేగ నటనతో ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్న కవిన్.. ఇప్పుడు నిజ జీవితంలో కూడా తండ్రిగా మారడంతో అభిమానులు "రీల్ డాడా.. ఇప్పుడు రియల్ డాడా" అంటూ సోషల్ మీడియాలో ఆసక్తికర పోస్టులు పెడుతున్నారు.



# పరిణతితో ఆలోచిస్తున్నా!

శృతిహాసన్ నటిగా మారి 17ఏండ్లయింది. సోహన్‌షా దర్శకత్వంలో 2009లో వచ్చిన బాలీవుడ్ సినిమా 'లక్' నటిగా ఆమె తొలి సినిమా. ఆ తర్వాత అదే ఏడాది తెలుగులో 'అనగనగా ఒక ధీరుడు'లో నటించారు శృతిహాసన్. రెండూ పెద్దగా ఆడలేదు. తెలుగులో వచ్చిన 'గబ్బర్‌సింగ్' ఆమెకు తొలి హిట్. ఇక అప్పట్నుంచి వెనక్కు తిరిగి చూసుకునే అవసరం రాలేదు శృతిహాసన్‌కి.నటిగా, సంగీత దర్శకురాలిగా, గాయనిగా వెండితెరపై బహుముఖ ప్రజ్ఞ చాటుతూ తండ్రికి తగ్గ తనయ అనిపించుకున్నారామె. విజయ్‌సేతుపతితో ఆమె నటించిన 'ట్రైన్' చిత్రం త్వరలో విడుదల కానున్నది. ఈ సందర్భంగా జరిగిన ఓ భేటీలో ఆమె మాట్లాడుతూ 'సినిమాని మాత్రమే కాదు.. మనుషులని, మనసులని, వ్యక్తిత్వాలని సైతం అర్థం చేసుకునే పరిణతిని ఈ 17ఏండ్ల ప్రయాణం నాకిచ్చింది.ఇప్పుడు నేను ఎలాంటి విమర్శలనైనా ఎదుర్కొనగలను.



# అండర్ వరల్డ్ డాన్ జాన్

దుల్కర్ సల్మాన్ తాజా చిత్రం 'ఐయామ్ గేమ్' ట్రైలర్‌ను అగ్ర హీరో ఎన్టీఆర్ లాంచ్ చేశారు. ఈ ఫాంటసీ థ్రిల్లర్ చిత్రానికి నహాస్ హిదాయత్ దర్శకత్వం వహించారు. ఆగస్ట్ 20న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సినిమాలో డాన్ జాన్ అనే అండర్ వరల్డ్ డాన్‌లా కనిపించనున్నారు దుల్కర్ సల్మాన్.సీట్ఎడ్జ్ థ్రిల్లర్ చిత్రమిదని, ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగుతుందని, యాక్షన్, విజువల్స్ అబ్బురపరుస్తాయని మేకర్స్ తెలిపారు. దాదాపు 100కుపైగా లొకేషన్లలో ఈ సినిమా చిత్రీకరణ జరిపామని, ఇందులో అల్ట్రా స్టైలిష్ డాన్‌గా దుల్కర్ సల్మాన్ పాత్ర హైలైట్‌గా నిలుస్తుందని దర్శకుడు తెలిపారు. కయాదు లోహర్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి జేక్స్ బిజోయ్ సంగీతాన్నందిస్తున్నారు






# 'రామాయణ' ట్రైలర్‌పై భారీ చర్చ.. సాయి పల్లవిని రకుల్ డామినేట్ చేసిందా?

భారతీయ సినీ చరిత్రలో అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న మైథలాజికల్ విజువల్ స్పెక్టాకిల్ 'రామాయణ' ట్రైలర్ విడుదలైన వెంటనే సోషల్ మీడియాలో విపరీతమైన స్పందనను రాబట్టింది. దర్శకుడు నితీష్ తివారీ రూపొందించిన ఈ ట్రైలర్ విజువల్స్, వీఎఫ్ఎక్స్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌తో ప్రేక్షకులను ఆకట్టుకోగా, పాత్రల ప్రెజెంటేషన్‌పై మాత్రం భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ట్రైలర్‌లో అత్యంత ఎక్కువగా ప్రశంసలు అందుకుంటున్న పాత్ర రావణాసురుడిగా నటించిన యష్‌దే. రాజసంగా, శక్తివంతంగా కనిపించిన ఆయన లుక్‌తో పాటు స్క్రీన్ ప్రెజెన్స్ ట్రైలర్‌కే ప్రధాన ఆకర్షణగా నిలిచిందని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. ప్రతి ఫ్రేమ్‌లో యష్ చూపించిన కమాండింగ్ పర్ఫార్మెన్స్ సినిమాపై అంచనాలను మరింత పెంచిందని అభిమానులు అభిప్రాయపడుతున్నారు. శ్రీరాముడి పాత్రలో రణబీర్ కపూర్ దివ్యమైన రూపంలో కనిపించినప్పటికీ, యష్ పవర్‌ఫుల్ ప్రెజెన్స్ ముందు ఆయన పాత్ర ప్రభావం కొంత తగ్గిందనే అభిప్రాయం సోషల్ మీడియాలో వ్యక్తమవుతోంది. ఇక సీత పాత్రలో సాయి పల్లవి సహజమైన లుక్‌తో ఆకట్టుకున్నా, ట్రైలర్‌లో ఆమె పాత్రకు పరిమిత స్థాయిలోనే ప్రాధాన్యం కనిపించిందని కొందరు అభిప్రాయపడుతున్నారు. సినిమాలో ఆమె పాత్ర భావోద్వేగాలను ఏ స్థాయిలో ఆవిష్కరిస్తుందో చూడాలని ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# అబ్బురపరిచే విజువల్స్‌తో 'రామాయణ'

యుగాలు మారినా నిత్యనూతనం శ్రీరామచరితం. ధర్మనిష్ఠ, సత్యసంధతతో దైవాంశ మూర్తీభవించిన పరిపూర్ణ మానవుడిగా ఆయన గాథ చిరస్మరణీయం. కొన్ని తరాలుగా వెండితెరను పావనం చేస్తున్న ఈ మహోన్నత ఇతిహాసం మరోమారు ప్రేక్షకుల్ని అలరించేందుకు సిద్ధమవుతున్నది. సాయిపల్లవి, రణబీర్‌కపూర్ సీతారాముల పాత్రల్లో నితేష్ తివారి దర్శకత్వంలో రూపొందుతున్న 'రామాయణ' ట్రైలర్‌ను గురువారం బ్రహ్మ ముహూర్తంలో విడుదల చేశారు. 'దేవలోకం..భూలోకం.. పాతాళలోకం..ముల్లోకాల్లో ఇక ఒక్కటే సామ్రాజ్యం..రావణ రాజ్యం' అంటూ రావణ పాత్రధారి యశ్ సంభాషణలతో మొదలైన ట్రైలర్ ఆద్యంతం ఆకట్టుకుంది. 'చీకట్లను పారద్రోలేందుకు ప్రతి యుగంలోనూ శ్రీమహావిష్ణువు ఉద్భవిస్తాడు' అంటూ రాముడిగా రణబీర్‌కపూర్ ఉపోద్ఘాతం ప్రత్యేకాకర్షణగా నిలిచింది.







# సింగరేణి అధికారుల నిర్లక్ష్యం

## రాజాపూర్ గ్రామానికి గండి పడే ప్రమాదం!

## ఇరిగేషన్ అధికారులకు తెలియకుండానే భారీ హిటాచీలతో పనులు

## ఎల్6 కెనాల్ వైపు వర్షపు నీటి మళ్లింపు.. గ్రామస్తుల్లో తీవ్ర అభద్రతాభావం

## సింగరేణి అధికారులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్




**రామగిరి (పెద్దపల్లి జిల్లా),అర్జున్ సమాచారం,: జూలై 31**

పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలోని సింగరేణి ప్రభావిత ప్రాంతమైన రాజాపూర్ గ్రామంలో సింగరేణి అధికారుల తప్పుడు నిర్ణయాలు, నిర్లక్ష్య వైఖరి వల్ల ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఏర్పడిందని గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రాజాపూర్ గ్రామంలో అధిక మొత్తంలో వర్షపు నీరు వచ్చి చేరింది. అయితే ఈ సమస్యను శాస్త్రీయంగా పరిష్కరించాల్సింది పోయి, సింగరేణి ఆర్జి-3 జనరల్ మేనేజర్ వెంకటేశ్వర్లు స్వయంగా సంఘటనా స్థలానికి చేరుకుని ఇరిగేషన్ శాఖాధికారులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.గ్రామానికి ఇటీవల కొత్తగా నిర్మించిన రహదారి పక్కనే, లక్షలాది రూపాయల వ్యయంతో భారీ ఎక్స్కవేటర్ (హిటాచీ)లను రప్పించి ఎల్-6 కెనాల్ వైపు



వర్షపు నీటిని మళ్లించేలా తవ్వకాలు చేపట్టారు. వానాకాలం సీజన్‌లో కురుస్తున్న భారీ వర్షాలకు ఈ కెనాల్‌కు గండి పడే ప్రమాదం పొంచి ఉందని స్థానికులు భయాందోళన చెందుతున్నారు.ఈ విషయమై మా ప్రతినిధి ఇరిగేషన్ అధికారులను ఫోన్ ద్వారా సంప్రదించగా.. "రాజాపూర్ గ్రామంలో సింగరేణి యాజమాన్యం చేపడుతున్న ఈ తవ్వకాలు, నీటి మళ్లింపు పనులపై మాకు ఎలాంటి ముందస్తు సమాచారం లేదు" అని స్పష్టం చేశారు. ఒక ప్రభుత్వ శాఖకు చెందిన కెనాల్ వద్ద మరో సంస్థ అధికారులు ఇరిగేషన్ శాఖ అనుమతి లేకుండా పనులు చేయడంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఒకవైపు కొత్తగా నిర్మించిన రోడ్డు దెబ్బతినే అవకాశం ఉండటంతో పాటు, నీటి ప్రవాహం పెరిగి కెనాల్ తెగిపోతే గ్రామం జలమయమై తీవ్ర ఆస్తి, ప్రాణ నష్టం సంభవించే అవకాశం ఉందని రాజాపూర్ గ్రామ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. నీటిపారుదల శాఖ అధికారులు చోద్యం చూడకుండా వెంటనే స్పందించి ఈ అక్రమ తవ్వకాలను నిలిపివేయాలని, గ్రామానికి ముప్పు కలిగించేలా వ్యవహరించిన సింగరేణి అధికారులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని రాజాపూర్ గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# టేకుమట్ల వాగు సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి చర్యలు.



**అర్జున్ సమాచారం జులై 31 మంచిర్యాల జిల్లా.ప్రతినిధి:**

జైపూర్: మండలం టేకుమట్ల వాగులో వరద ప్రవాహం పెరగడంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు కార్మిక శాఖ మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి దృష్టికి తీసుకెళ్లారు.సమాచారం అందుకున్న వెంటనే మంత్రి టేకుమట్ల వాగు వద్దకు చేరుకొని పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించారు. ప్రజలతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. వాగుపై వంతెనల నిర్మాణానికి రూ.11.6 కోట్ల నిధులతో మూడు వంతెనలకు పరిపాలనా ఆమోదం లభించిందని తెలిపారు. నిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభమై ప్రజలకు శాశ్వత పరిష్కారం కల్పిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ప్రజల సమస్యపై తక్షణమే స్పందించి క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టిన మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామికి టేకుమట్ల గ్రామ ప్రజలు, స్థానిక నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు రాకపోకల ఇబ్బందులు తొలగేలా ప్రభుత్వం చర్యలు వేగవంతం చేయాలని గ్రామస్థులు కోరారు.

# వర్షాకాలంలో విద్యుత్ భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించాలి

## -- వినియోగదారులకు కమాన్‌పూర్ ఏఈ తూర్పాటి స్వామి సూచనలు

**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూలై 31:**

వర్షాకాలంలో విద్యుత్ వినియోగదారులు అప్రమత్తంగా ఉండి భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని కమాన్‌పూర్ ఎన్‌పీడీసీఎల్ సెక్షన్ ఏఈ తూర్పాటి స్వామి సూచించారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, "మీ అప్రమత్తతే మీ రక్షణ... మీ కుటుంబ భద్రతే అందరి లక్ష్యం" అని అన్నారు.వర్షాకాలంలో తడి చేతులతో ఎట్టి పరిస్థితుల్లోనూ విద్యుత్ పరికరాలు లేదా స్విచ్‌లను ముట్టుకోవద్దని సూచించారు. ఎక్కడైనా



తెగిపోయిన విద్యుత్ తీగలు కనిపిస్తే వాటికి దూరంగా ఉండి వెంటనే విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ల సమీపంలోకి వెళ్లరాదని, సర్వీస్ వైర్లు తెగిపడితే వాటిని ముట్టుకోకుండా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.ప్రతి ఇంటిలో ఎర్త్ వైర్ తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవడం ద్వారా విద్యుత్ ప్రమాదాలను నివారించవచ్చని చెప్పారు. నీటిలో పడిపోయిన విద్యుత్ పరికరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ముట్టుకోకుండా వాటికి దూరంగా ఉండాలని సూచించారు. వర్షాల సమయంలో విద్యుత్ తీగలపై చెట్ల కొమ్మలు పడినా లేదా తాకినా వాటి సమీపానికి వెళ్లకుండా వెంటనే విద్యుత్ సిబ్బందికి సమాచారం ఇవ్వాలని అన్నారు.చిన్న పిల్లలను విద్యుత్ పరికరాలు, విద్యుత్ తీగలకు దూరంగా ఉంచాలని సూచించారు. విద్యుత్‌కు సంబంధించిన అత్యవసర పరిస్థితుల్లో వెంటనే సమీప విద్యుత్ కార్యాలయాన్ని లేదా టోల్‌ఫ్రీ నంబర్ 1912కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ప్రతి వినియోగదారు విద్యుత్ శాఖ సూచనలు, భద్రతా నియమాలను పాటించి ప్రమాదాలను నివారించాలని ఏఈ తూర్పాటి స్వామి విజ్ఞప్తి చేశారు.

పత్తి పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు

# వర్షాల నేపథ్యంలో రైతులకు పలు సూచనలు

**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూలై 31:**

ముత్తారం మండలంలోని ముత్తారం, మైదంబండ, మచ్చుపేట గ్రామాల్లో పత్తి పంటలను మండల వ్యవసాయ అధికారులు శుక్రవారం పరిశీలించారు. గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా పొలాల్లో నిల్వ ఉన్న నీటిని కాల్వల ద్వారా వెంటనే బయటకు పంపించాలని రైతులకు సూచించారు.నీరు నిల్వ ఉండే ప్రాంతాల్లో వేరుకుళ్లు రాకుండా నివారించేందుకు కాపర్ ఆక్సీక్లోరైడ్‌తో డ్రెంచింగ్ చేయడంతో పాటు 19-19-19 ఎరువును పిచికారీ చేయాలని తెలిపారు. అలాగే ఆకు రసం పీల్చే పురుగుల ఉధృతి ఉన్న పత్తి చేన్లలో మోనోక్రోటోఫాస్‌ను సూచించిన మోతాదులో పిచికారీ చేయాలని రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జే. అనూష, వ్యవసాయ విస్తరణ అధికారులు కె. మనీషా, బి. శశిధర్‌తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.



# సువర్ణ వనమాల దశదిన కార్యక్రమంలో ఘన నివాళులు





## దుద్దిళ్ల శ్రీనుబాబుతో కలిసి పాల్గొన్న తొట్ల తిరుపతి యాదవ్

**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూలై 31:**

మంథని పట్టణంలో స్వర్గీయ సువర్ణ వనమాల దశదిన కర్మ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు సహోదరి, మంథని మాజీ సర్పంచ్ సువర్ణ చంటయ్య సతీమణి, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు మేనత్త అయిన స్వర్గీయ సువర్ణ వనమాల చిత్రపటానికి దుద్దిళ్ల శ్రీనుబాబు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ దుద్దిళ్ల శ్రీనుబాబుతో కలిసి పాల్గొని సువర్ణ వనమాల చిత్రపటానికి పూలతో నివాళు లర్పించి, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు ఎల్లే రామ్మూర్తి, కామన్‌పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్.ఎస్. అన్వర్, మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్, మాజీ సర్పంచ్ ఎరుకల ఓదెలు, రామగిరి మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కండె పోషం తదితరులు పాల్గొని నివాళు లర్పించారు.

# ఉద్యోగ విరమణ పొందిన ఏఎస్ఐ సంజీవయ్యకు ఘన సత్కారం

## రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆత్మీయ వీడ్కోలు

**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూలై 31:**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ పరిధిలోని గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ పొందిన అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ (ఏఎస్ఐ) సంజీవయ్యకు శుక్రవారం కమిషనరేట్ కార్యాలయంలో ఘన సత్కారం నిర్వహించారు. ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సంజీవయ్యను శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, ప్రతి ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో ఉద్యోగ విరమణ సహజమైన ఘట్టమని అన్నారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీస్ శాఖలో ఎన్నో సంవత్సరాల పాటు అంకితభావంతో సేవలందించిన సంజీవయ్య సేవలు ప్రశంసనీయమని కొనియాడారు.ఉద్యోగ విరమణ అనంతరం కూడా ఏ అవసరం వచ్చినా పోలీస్ శాఖ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. సంజీవయ్య కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో



జీవించాలని, వారి పిల్లలు ఉన్నత స్థాయికి ఎదిగి జీవితంలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ కె. శ్రీనివాస్, ఏఓ శ్రీనివాస్, ఏఆర్ ఏసీపీ రమేష్, ఆర్ఐ రమేష్, రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు బోర్లకుంట పోచలింగం, సీసీ సందీప్‌తో పాటు పలువురు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# ఫార్ములా ఈ-కార్ రేసు కేసు..విచారణ ఆగస్టు 25కు వాయిదా

ఫార్ములా ఈ-కార్ రేసు కేసులో నాంపల్లి ఏసీబీ ప్రత్యేక న్యాయస్థానం లో శుక్రవారం జరిగిన విచారణ ముగిసింది. కేసు తదుపరి విచారణను ఆగస్టు 25కు వాయిదా వేస్తూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది.ఈ కేసులో ఏ-1గా ఉన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఏ-2గా ఉన్న ఐఏఎస్ అధికారి అర్విందద్ కుమార్, ఏ-3గా ఉన్న హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డి నాంపల్లి ఏసీబీ ప్రత్యేక కోర్టుకు హాజరయ్యారు. విచారణ సందర్భంగా కేటీఆర్‌కు రూ.1 లక్ష పూచీకత్తుతో పాటు ఇద్దరు షూరిటీలు సమర్పించాలని కోర్టు ఆదేశించింది. అనంతరం కేటీఆర్‌తో పాటు అర్విందద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డి కూడా రూ.1 లక్ష పూచీకత్తు సమర్పించినట్లు సమాచారం.ఫార్ములా ఈ-కార్ రేసు నిర్వహణ, ట్రాక్ నిర్మాణం, ఇతర ఖర్చుల పేరిట హెచ్ఎండీఏకు రూ.55 కోట్లకు పైగా నష్టం జరిగినట్లు ఏసీబీ తన ఛార్జ్‌షీట్‌లో పేర్కొంది. అధికారిక రికార్డులు లేకుండా ఖర్చులు చేసి ఆడిట్ ప్రక్రియను తప్పించేందుకు ప్రయత్నించినట్లు ఆరోపించింది. అలాగే మూడు సీజన్లకు సంబంధించిన ఖర్చులను ఒకే రేసుకు సంబంధించినవిగా చూపించి, కేబినెట్ ఆమోదం తీసుకోకుండా నిబంధనలను ఉల్లంఘించినట్లు ఆరోపణలు చేసింది.ఫార్ములా ఈ-రేసు నిర్వహణలో అక్రమాలు, నిబంధనల ఉల్లంఘనలు జరిగాయని పేర్కొంటూ ఏసీబీ ఈ కేసును నమోదు చేసింది. ఈ కేసులో కేటీఆర్‌ను ప్రధాన నిందితుడిగా పేర్కొంటూ మార్చి 23న 77 పేజీల ఛార్జ్‌షీట్‌ను దాఖలు చేసింది. ఛార్జ్‌షీట్‌లో మొత్తం 14 మంది సాక్షుల వివరాలను పొందుపరిచింది. ఛార్జ్‌షీట్‌ను కోర్టు పరిగణనలోకి తీసుకున్న నేపథ్యంలో, తదుపరి దశలో కేసు ట్రయల్ ప్రారంభం కానుంది.

Printed, Published and Owned by LINGAM RAJAIAH, and Printed at Vijaya Lakshmi Printing Press , H.No.12-180, Gouthaminagar,Mancheria, Mancherial Telangana-504208, and Published at H.No.12-180, Gouthami-nagar,Mancheria,Mancherial Telangana-504208. Editor: LINGAM RAJAIAH. PRGI. No. TGTEL/25/A5314, lingamrajaiahmncl@gmail.com,8121319896.